


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

గురువారం | 26 ఫిబ్రవరి 2026

పేజీలు 8


### శేష వాహనంపై విహరించిన

## శ్రీ జ్వాలా నరసింహ స్వామి

- దిగువలో ఉత్సవమూర్తులకు యోగా నృసింహ గరుడ విమానం
- ఎగువలో రాత్రి చంద్రప్రభ, దిగువలో లో హనుమంత వాహనంపై అహోబిలేశ్వరులు



పల్లకీలో విహరిస్తున్న జ్వాలా నరసింహస్వామికి పూజలు నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు,పురోహితులు

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం లో అహోబిల మఠం 46వ పీఠాధిపతి శ్రీ వన్ శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ సమక్షంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా ఐదవ రోజైన బుధవారం ఎగువ అహోబిలంలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామానుజన్ ఆధ్వర్యంలో శ్రీ జ్వాలా నరసింహ స్వామి, శ్రీదేవి భూదేవి అమ్మవార్లు శేష వాహనంపై అహోబిల మాడవీధుల గుండా విహరించారు.ఉత్సవ మూర్తులైన శ్రీ జ్వాల నరసింహ స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా మిగతా 2లో

### మాజీ మంత్రి బుగ్గనకు

## "రెడ్ కార్పెట్"

- ఓ ఐఎఎస్ సిఫారస్సుల వల్లే ఇదంతా
- మొన్న పాణ్యం,నిన్న డోన్,నేడు కోడుమూరు
- సొంత నేతల తీరుతో ఇరకాటంలో టీడీపీ
- సీఎం చంద్రబాబుకు కర్నూలు నేతల ఫిర్యాదు



మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

వైసీపీ మంత్రివర్గంలో ఆర్థికశాఖ మంత్రిగా రెండవ స్థానంలో ఉన్న బుగ్గన రాజేంద్రనాధ్‌కు కూటమి ప్రభుత్వంలోనూ 'రెడ్ కార్పెట్' పరుస్తున్నారా? ఆయన ఏమనుకుంటే అది జరిగిపోతోందా? ఉమ్మడి కర్నూలు జిల్లా పరిధిలోని పాణ్యం, డోన్, కోడుమూరు నియోజకవర్గాల్లో ఆయన ఏమనుకుంటే అది జరిగిపోతోందా? తెదేపాలోని కొన్ని వర్గాలు ఆయనకు అండగా నిలుస్తున్నాయా? ఈ ప్రశ్నలన్నింటికి అవుననే సమాధానం వస్తోంది. 2024 ఎన్నికల ఫలితాల తర్వాత తెరవెనుక రాజకీయాలకు పరిమితమైపోయిన రాజేంద్రనాథ్ కూటమి ప్రభుత్వంలోనూ చక్రం తిప్పుతున్నారు. దీనిపై తెదేపాలోని కొన్ని వర్గాలు అధిష్టానానికి ఫిర్యాదు చేశాయి. తెలుగుదేశం పార్టీలో బుగ్గన చుట్టూ తిరుగుతున్న రాజకీయ కదలికలపై ఒక కథనం.

గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేస్తూ ప్రభుత్వంలో నం.2 గా ఉంటూ ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీపై తనదైన శైలిలో పిట్ట కథలు చెప్తూ విమర్శలతో ఇరుకున పెట్టే ప్రయత్నం చేసిన మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డికి ఉమ్మడి కర్నూలు జిల్లాలోని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్ని విధాలా సహకరిస్తూ రెడ్ కార్పెట్ పరుస్తున్నారని ముఖ్యమంత్రి, పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, కర్నూలు జిల్లా మిగతా 2లో

### ఇలా అయితే..

## రోగాలకు స్వాగతం పలికినట్టే..!!

- ప్రజలు అనారోగ్యాలకు గురైంత వరకు పట్టించుకోరా..?
- ఆసుపత్రికి సమీపంలో మురికినీటి కుంట..
- దోమలకు గ్రాండ్ వెల్‌కం చెబుతున్న మురికికుంటా..!
- నోటీసులివ్వకుండానే పన్నులు వసూళ్ళు చేస్తారా..?



గృహాల మధ్య ఉన్న మురికికుంట

## గంజాయి పట్టివేత

### ఇద్దరు అరెస్టు ..2 కిలోల గంజాయి స్వాధీనం

### వివరాలు వెల్లడించిన ఎఓస్పీ మందాజావళి



విలేకరులతో మాట్లాడుతున్న ఎఎస్పీ, చిత్రంలో సిఐ

**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్:** నంద్యాల పట్టణంలో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఇద్దరుని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 2కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆపరేషన్ వజ్ర ప్రహార్‌లో భాగంగా జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఆదేశాల మేరకు ఎఎస్పీ మందాజావళి మిగతా 2లో

### సిఐని సస్పెండ్ చేసే వరకు

## పోరాటం ఆగదు

- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ను కలిసిన న్యాయవాదులు

2లో



జిల్లా ఎస్పీతో మాట్లాడుతున్న న్యాయవాదులు

## కలుషితమౌవుతున్న ఎల్లెల్సీకాల్వ నీరు ..!

2లో



- సాగునీటిలో చెత్త చెదారం, జంతుకళేభరాలు, పిచ్చి గడ్డి మొక్కలు, ఆకులు
- కలుషిత నీటిని తాగలంటే ప్రజల్లో భయం భయం
- పట్టించుకోని ఎల్లెల్సీకాల్వ అధికారులు

# మాజీ మంత్రి బుగ్గనకు "రెడ్ కార్పెట్"

(మొదటి పేజీ తరువాయి)

ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, నంద్యాల జిల్లా ఇన్‌చార్జి మంత్రి పయ్యావుల కేశవ్‌లకు జిల్లా పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వ్యవహారంపై ఇప్పటికే పాణ్యం, డోన్ నియోజకవర్గంలోని స్థానిక తెలుగుదేశం నాయకులు ఫిర్యాదు చేయగా తాజా కర్నూలు నియోజకవర్గంలో బుగ్గన కాలు మోపారని ఒకటి, రెండు రోజుల క్రితం ఫిర్యాదులను పంపారు. బుగ్గనకు స్థానిక టిడిపి నేతలు సహకరించడానికి ప్రధాన కారణం ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న ఓ ఐఎఎస్ అధికారే కారణమని చంద్రబాబు దృష్టికి తీసుకుపోయారు.

గతంలో తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నపుడు నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పార్టీ నాయకుల ఆర్థిక వనరులపై దెబ్బ తీసే విధంగా చర్యలు చేపట్టి టిడిపి నేతల వ్యాపారాలను మూసుకునే దిశగా కఠినంగా వ్యవహరించిన విధానాన్ని వారు గుర్తు చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే బుగ్గన డోన్, పాణ్యం నియోజకవర్గాల్లో తన వ్యాపారాలకు నష్టం కలుగ కుండా తెలివిగా ఆ రెండు నియోజకవర్గాల్లోని టిడిపిన నేతలను ప్రసన్నం చేసుకున్నారని వారు పార్టీ నేతలకు గుర్తు చేశారు. ప్రధానంగా పాణ్యం నియోజకవర్గంలో పాగా వేసి తన వ్యాపారాలకు నష్టం జరుగకుండా చూసుకున్నారని టిడిపి నేతలు చంద్రబాబుకు పంపిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పాణ్యం, ఓర్వకల్లు, కల్లూరు మండలాల తహశీల్దార్లుగా తన నియోజకవర్గంలో పని చేసిన తహశీల్దార్లనే నియమించేలా చక్రం తిప్పారు. ఓర్వకల్లు, పాణ్యం తహశీల్దార్లుగా గతంలో డోన్, బేతంచెర్లలో పని చేసిన ఇద్దరిని నియమించేలా బుగ్గన కీలకంగా వ్యవహరించారని పార్టీ నేతలు వెల్లడిస్తున్నారు. కల్లూరు తహశీల్దారుగా తన వద్ద అధికారిక పిఎగా వ్యవహరించిన అధికారే ఉండేలా చేసుకోగలిగారని వారు స్పష్టం చేస్తున్నారు. వీరు బుగ్గన వర్గీయులకు పని చేసినంత సులభంగా టిడిపి నేతలకు, కార్యకర్తలకు పని చేయరని ఫిర్యాదులో పేర్కొన్నారు.

పాణ్యం నియోజకవర్గంలో తన పని చక్కబెట్టుకున్న తరువాత డోన్ నియోజకవర్గంలో తన పథకాన్ని అమలు చేసే విధంగా పావులు కదిపారని స్పష్టం చేస్తున్నారు. స్థానిక టిడిపి ద్వితీయ శ్రేణి నాయకులను తన పథక రచనలో పావులుగా చేసుకొని పార్టీలో చీలికను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తూనే ఓ ఐఎఎస్ అధికారి సహాయంతో డోన్ నియోజకవర్గంలో తనకు, తన వ్యాపారాలకు ఎలాంటిఇబ్బందులు కలుగకుండా అన్నిశాఖల అధికారులకు ఆయా శాఖల ఉన్నతాధికారుల ద్వారా చెప్పించారని వారంటున్నారు.

పాణ్యం, డోన్ నియోజకవర్గాల్లో తన వ్యాపారాలను సుస్థిరం చేసుకొని తాజాగా తన దృష్టిని కోడుమూరు నియోజకవర్గంపై పెట్టారని తాజాగా పంపిన ఫిర్యాదులో ఆధారాలతో సహా పంపారు. కోడుమూరు నియోజకవర్గ పరిధిలోని ఓ కర్మాగారానికి తన కంపెనీలకు చెందిన ముడి సరుకును సరఫరా చేసేలా ఒప్పందం కుదుర్చుకొని కోట్ల రూపాయల వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నారని ఆయా కంపెనీలు, వాటి యజమానుల పేరుతో సహా ఫిర్యాదులో పేర్కొన్నారు. మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వ్యాపారాలు గతంలో వారి ప్రభుత్వంలో కన్నా తాజా మన ప్రభుత్వంలోనే నిరాటంకంగా వెలుగొందుతున్నాయని స్పష్టం చేశారు. బుగ్గనకు తమ నియోజవర్గాల్లో మద్దతుగా నిలబడి ఆయన వ్యాపారాలకు రెడ్ కార్పెట్ పరుస్తున్న నేతలను కట్టడి చేయకపోతే ఇబ్బందులు తప్పవని ఆవేదన వ్యక్తం చేశారు.

వై.వి. కృష్ణారెడ్డి

# ఇలా అయితే ..రోగాలకు స్వాగతం పలికినట్టే.. !!


పట్టణంలోని గోకులపాడు శేషయ్య ఇంటి వద్ద నిల్వ ఉన్న మురికినీరు, చెత్తచెదారం

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని 14వ వార్డులో హీరో షోరూం సమీపంలో ఉన్న కుంటలో ఈ మురికినీరు పారదా అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంటి పన్నులు అయితే డిమాండ్ నోటీసులు ఇవ్వకుండానే వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీ అధికారులు ధౌర్జన్యంగా పన్నులు వసూళ్ళు చేస్తున్నారే, మరి ఈ మురికినీటికుంట సంగతి ఏంటని కాలనీవాసులు మండిపడుతున్నారు. అదేవిధంగా గోకులపాడు శేషయ్య ఇంటి దగ్గర మురికి నీరు నిల్వ ఉన్న ఈ మురుగునీరు ఎక్కడికి వెళ్ళక, అక్కడే మురికికుంటగా మారీ స్థానిక ప్రజలకు శాపంగా మారింది. అలాగే హీరో షోరూం దగ్గర ఎక్కడ వేసిన చెత్త అక్కడే అన్నచందంగా మారింది. ఇలా చెప్పుకుంటూ పోతే గ్రామంలో చెత్త సేకరణ పంచాయతీ అధికారులు చేపడుతున్నారా లేక ఇష్టానుసారంగా వదిలేస్తున్నారా అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంటి పన్నులు అయితే ముక్కుపిండి మరీ వసూళ్ళు చేస్తున్నట్లు సమాచారం. ఇంటి పన్నులు చెల్లించకపోతే గ్రామంలో ఉన్న చెత్తచెదారం సేకరించి హోటళ్ళ దగ్గర పారవేసిన సంగతి ఈ మధ్యకాలంలోనే వెల్తుర్ది లిమ్రాస్ హోటల్ దగ్గర చోటుచేసుకుంది. అలాగే వివిధ రోగాలతో వైద్య పరీక్షల కొరకు, చికిత్స కొరకు ఆసుపత్రికి వెళ్ళే ప్రజలకు సైతం ఆసుపత్రికి సమీపంలో ఉన్నటువంటి మురికినీటికుంట మరింత ఇబ్బందిగా మారింది. రోగికి ఆసరాగా వెళ్ళిన వారికి సైతం మురికికుంటలో జీవనం సాగిస్తున్న దోమలు వారిని కుట్టి మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలు వ్యాపించే అవకాశం మెండుగానే ఉన్నప్పటికి వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీ అధికారులు ఏమాత్రం తమకేమి పట్టనట్లు వ్యవహిస్తున్న తీరుపై ప్రజలు, రోగులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురైంతవరకు స్థానిక మండల అధికారులు గాని, జిల్లా స్థాయి అధికార యంత్రాంగం గాని పట్టించుకోదా అంటూ ప్రజలు మండిపడుతున్నారు.

# శేష వాహనంపై విహరించిన శ్రీ జ్వాల నరసింహ స్వామి

(మొదటి పేజీ తరువాయి)







అలంకరించి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఉత్సవ మూర్తులైన శ్రీ జ్వాల నరసింహ స్వామి శ్రీదేవి భూదేవి అమ్మ వార్లకు అర్చకులు పంచామృత అభిషేకం నిర్వహించారు. రాత్రి శ్రీ జ్వాల నరసింహ స్వామి చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా అర్చకులు శ్రీ జ్వాల నరసింహ స్వామికి ప్రత్యేకంగా అలంకరణలు జరిపి పూజలు నిర్వహించిన అనంతరం చంద్ర ప్రభ వాహనంలో అహోబిలం మాడవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు.

**దిగువ అహోబిలంలో :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన దిగువ అహోబిలంలో బుధవారం శ్రీ ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు శ్రీ యోగా నృసింహ గారుడ విమానంలో దిగువ అహోబిలం మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో భాగంగా రామానుజాచార్యుల వారి ఆలయ వద్ద పూజలు నిర్వహించారు. అలాగే ఊరేగింపులో భాగంగా అహోబిలం మఠం వద్దకు చేరుకున్న స్వామి పల్లకికి పీఠాధిపతి స్వామి పూజలు నిర్వహించి ప్రత్యేక మంగళహారతులు సమర్పించారు. చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి ఎల్ ఎన్ రామానుజన్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం శ్రీ ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు అర్చకులు వేద మంత్రాల మధ్య పంచామృత అభిషేకం నిర్వహించారు. రాత్రి శ్రీ ప్రహ్లాద వరద స్వామి హనుమంత వాహనంలో ఆసీనులను చేసి పూజలు నిర్వహించిన అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

**నేడు అహోబిలంలో :** ఎగువ అహోబిలంలో గురువారం ఉదయం శ్రీ జ్వాల నరసింహ స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లకు గ్రామోత్సవం ఉంటుందని దేవస్థానం చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి ఎల్ ఎన్ రామానుజన్ తెలిపారు. మధ్యాహ్నం అభిషేకం,రాత్రి శరభ వాహన సేవ కార్యక్రమాలు ఉంటాయన్నారు. దిగువ అహోబిలంలో శ్రీ ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి భూదేవి అమ్మవార్లకు శేష వాహనంలో అహోబిలం మాడవీధుల గుండా విహరించనున్నారన్నారు. మధ్యాహ్నం ఉత్సవ మూర్తులకు అభిషేకం, రాత్రి చంద్రప్రభ సేవ కార్యక్రమాలు ఉంటాయన్నారు.

# కలుషితమౌవుతున్న ఎల్లేల్సీకాల్వ నీరు ..!



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** ఈ సంవత్సరం రబీ సీజన్లో రైతులు తుంగభద్ర దిగువ కాలువ కింద సాగు చేసిన పంటలకు నష్టంవాటిల్లకుండా పంటలను కాపాడుకొనేందుకు ఇటివల ప్రజాప్రతినిధులు. రైతులు. సాగునీటి సంఘం అధ్యక్షులు కలసి మంత్రులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంజరిగింది. అయితే మంత్రులు. ఉన్నతాధికారుల అభీష్టం మేరకు ఇటీవల ఇరిగేషన్ శాఖ అధికారులు హులికన్వి ప్రాజెక్టనుండి సూమారుగా రెండు క్యూసెక్కుల నీటిని ఎల్యేల్సీకాల్వకు విడుదల చేశారు. అయితే తుంగభద్ర దిగువ కాలువలో పారుదల అవుతున్నా సాగునీటిలో చెత్త చెదారం. జంతు కళేభరాలు. పిచ్చి గడ్డి మొక్కలు ఆకులు వంటివి కాలువలో ఎక్కడికక్కడే నీటిలో నిల్వ ఉండటం కలుషితమౌవుతున్న నీటిని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లకు మళ్లించడం వలన నీటిని తాగలంటే జనం పలు వ్యాధుల బారిన పడాల్సిన పరిస్థితి నెలకొందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అలాగే వ్యర్థాలు వల్ల నీరు కలుషితం అవుతున్నా ఇరిగేషన్‌శాఖ కింద స్థాయి సిబ్బంది ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. అలాగే సాగునీటి నిల్వ ఉన్న పలు ప్రాంతాల్లో సిబ్బంది కనీసం జంతు కళేబరాలు. ఆకులు,అలం వ్యర్థ పదార్థాలను కూడా తొలగించడం లేదని అటు రైతులు ఇటు వివిధ గ్రామాల ప్రజలు వాపోతున్నారు. అదే విధంగా కలుషితం నీటిని సేవించడం వలన ప్రజలు అనారోగ్యం పాలవుతున్నామని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైన ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే జోక్యం చేసుకొని సల్లమ్మ వంకవాగు వద్ద పేరుకు పోయిన చెత్త చెదారం జంతుకళేభరాలు. ముళ్ళుకంప చెట్లును. గడ్డిమొక్కలను తొలగించాలని పలువురు రైతులు ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# సిఐను సస్పెండ్ చేసే వరకు పోరాటం ఆగదు

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్ :**

న్యాయవాది పవన్ కుమార్‌పై దాడి చేసిన 4వ పట్టణ సిఐ విక్రమసింహను సస్పెండ్ చేసే వరకు పోరాటం ఆగదని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులు పి కపిలేశ్వరయ్య, డి వెంకటస్వామిలు అన్నారు. బుధవారం నగరంలోని బార్ అసోసియేషన్ కార్యాలయం నుండి న్యాయవాదులు ర్యాలీగా వెళ్లి ఎస్పీ కార్యాలయానికి చేరుకుని ఎస్పీ విక్రాంత్ పాటిల్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ బాధితుడు పవన్‌కు న్యాయం జరిగేంతవరకు అండగా ఉంటామన్నారు. న్యాయవాదిపై దాడి చేసిన 4వ పట్టణ సిఐ విక్రమసింహను వెంటనే విధుల నుండి తొలగించాలన్నారు. స్టేషన్‌లోని సిసి కెమెరాల ఆధారంగా సిఐపై చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఇదిలావుండగా ఈ విషయమై రాష్ట్రంలోని కడప, అనంతపురం, విశాఖపట్నంతో పాటు తెలంగాణ, తమిళనాడు తదితర రాష్ట్రాల్లోని న్యాయవాదులు తమ విధులను బహిష్కరిస్తున్నారు. అయితే బాధితుడు పవన్ పోలీసులు, న్యాయవాదుల ఒత్తిడి అతట్టుకోలేక అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, సుధాకర్, బాలు, జైసింహా అధిక సంఖ్యలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

**సిఐపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం :**
**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ :**

న్యాయవాది పవన్ కుమార్‌పై దాడి చేసిన 4వ పట్టణ సిఐపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. డిఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగుతుందన్నారు. స్టేషన్‌లోని సిసి ఫుటేజ్‌లను కూడా పరిశీలిస్తామన్నారు. అన్ని కోణాల్లో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

# గంజాయి పట్టివేత

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** నంద్యాల పట్టణంలో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఇద్దరుని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 2కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆపరేషన్ వజ్ర ప్రహార్‌లో భాగంగా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు ఎఎస్పీ మందాజావళి పర్యవేక్షణలో నంద్యాల వన్‌టౌన్ సిఐ సుధాకర్‌రెడ్డి వారి సిబ్బందితో కలిసి గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు సమాచారం అందడంతో దారి చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నంద్యాల వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎఎస్పీ వివరాలను వెల్లడించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. అందులో భాంగా రాబడిన సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం 5 గంటల సమయంలో నంద్యాల పట్టణంలోని జగజ్జనని నగర్ చెరువుకట్ట వద్ద మల్లెలమ్మ గుడి వెనుక ప్రాంతంలో దాడి చేశారన్నారు. బైటిపేటకు చెందిన దాసరి కల్యాణ్ ప్రస్తుతం నందమూరినగర్‌లో ఉంటున్నారు. బైటిపేకు చెందిన మాందాపురం మనోహర్‌లను అరెస్టు చేసి వారి నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గత కొద్ది రోజుల క్రితం వారు మద్యం తాగడం, గంజాయి ఇతర చెడు అలవాట్లకు లోనై జల్సాలు చేస్తూ గంజాయి సేవిస్తూ తిరుగుతున్నారు. వీరిద్దరు గంజాయి కోసం వైజాగ్ వద్ద అరకుకు వెళ్లి అక్కడ గుర్తు తెలియన వ్యక్తుల దగ్గర గంజాయి కేజీ 4 వేలకు కొనుగోలు చేసి నంద్యాలకు తెచ్చుకొని ఇద్దరు సమానంగా పంచుకొని ఇక్కడ గంజాయి 10 గ్రాముల ప్రకారం చిన్న పొట్లాలు తయారు చేసి 100 గ్రముల ప్యాకెట్ రూ.2వేల చొప్పున అధిక లాభము వచ్చేలా అమ్ముతున్నారన్నారు. ఈ సమావేశంలో సిఐ సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నర్రగొట్టు పరిసరాల్లో చిరతపులులు సంచారం

**-మొక్కజొన్న పంట పోలంలో చిరుత.. పిల్ల-పోలంలో చిరుత.. పిల్ల చూసిన రైతులు**

**-భయం గుప్పెట్లో అన్న దాతలు**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడబూరు మండల పరిధిలోని మేకడోనా గ్రామానికి సమీపంలో ఉన్న నర్రగొట్టు పరిసర ప్రాంతాల్లో చిరుతతో పాటు దాని పిల్ల కూడా సంచరిస్తున్నాయని మేకడోనా గ్రామానికి చెందిన రైతులు బోయ తిక్కన్న కుమార్డు కిట్టప్ప. ఉశేని బుదువారం విలేకరులకు తెలిపారు. అలాగే నర్రగొట్టుకు ఆనుకొని తమ పంటపోలాల్లో మొక్కజొన్న. మిరప. ఉల్లినార పంటలు సాగుచేసు కున్నమని అయితే మొక్కజొన్న పంట దట్టంగా ఉండడం వలన చిరుత తో పాటు చిరుత పిల్లను కూడా చూడడం జరిగిందని అన్నారు. ఈ చిరుత లు సాయంత్రం వేళల్లో మక్కజొన్న చేలు నుంచి బయటకు రావడం జరుగు తుందని వారు తెలిపారు. ప్రస్తుతం పంట కోత దశలో ఉన్నందున పంటను కోత కోయడానికి వెళ్లితే ఎప్పుడు ఏసమ యంలో తమపై కూలీలపై దాడి చేస్తోందోనని తాము భయం భయంగా ఉందన్నారు. ఇప్పటికే చిరుత పులులు ఉన్న సమాచారం అటవీ శాఖ అధికారులు కు తెలియ జేసిన అధికారులు మాత్రం పట్టించు కోవ డం లేదని వారు తెలిపారు. ఇప్పటికైన అటవీ శాఖా ధికారులు స్పందించి చిరుతపులులను బంధించి చిరుతను నుండి తమ ప్రాణాలను కాపాడాలని వారు అటవీశాఖాధికారులను కోరారు.

## న్యాయవాది పై దాడికి నిరసనగా న్యాయవాదుల ఆందోళన


మాట్లాడుతున్న బార్ అసోసియేషన్ అధ్యక్షులు శివరామిరెడ్డి

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** కర్నూలులో న్యాయవాది ప్రవీణ్ కుమార్ పైనాలుగో పట్టణ సీఐ విక్రమ సింహ దాడి చేయడాన్ని నిరసిస్తూ ఆళ్లగడ్డ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. కోర్టు కాంప్లెక్స్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శివరామిరెడ్డి మాట్లాడుతూ.. న్యాయవాదిపై దాడి చేసిన సిఐని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, న్యాయవాదులకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## శనగ మద్దత్తు ధర రూ.5875తో కొనుగోలు – ఎ.ఒ ప్రమీళ


మండల వ్యవసాయ అధికారి ప్రమీళ

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** శనగ మద్దతు ధర రూ.5875తో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు ప్రారంభించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారిని ప్రమీళ రైతులకు సూచించారు. ఈ సందర్భంగావ్యవసాయ అధికారి కార్యాలయంలో మాట్లాడుతూ శనగ పంట వేసి పంట నమోదు చేసుకున్న రైతులు వారి రైతు సేవా కేంద్రంలోని సిబ్బంది ద్వారా సి.ఎం యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని మార్కెట్‌యార్డ్ ఆళ్లగడ్డలో ఏర్పాటు చేసిన శనగ కొనుగోలు కేంద్రంలో పంటను అమ్ముకోగలరని రైతులకు సూచించారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అలాగే ఇంకా ఎవరైనా రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందకపోతే త్వరగా మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ప్రమీళ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను త్వరగతిన పూర్తిచేయాలి-ఎంపీడీఓ



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలో గతంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో ప్రారంభించిన సీసీ రోడ్లు,డ్రైనేజీలు, ఫారం ఫండ్,ఫిడర్ ఛానెల్,గోకులం షెడ్ల వంటి పనులను మార్చి లోపు పూర్తి చేయాలనీ ఎంపీడీఓ రాణెమ్మ సూచించారు.గతంలో ప్రారంభించి సగంలోనే నిలిచిన పనులను పూర్తి చేస్తేనే తప్ప కొత్తపనులకు రాంజీ ఉపాధి పథకం అనుమతి లభించదని,అందుకు పెండింగ్ పనులను పూర్తి చేయాలనీ సూచించారు.బుధవారం మండలంలో ఉపాధి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలో వలసలు నివారణకు జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పని కల్పించాలని,అదేవిదంగా కుటుంబ సర్వే,అక్షరాంధ్ర, ఉపాధి లక్ష్యాలను సాధించాలని,అక్షరాంధ్రలో నమోదు చేసుకున్న వారు పరీక్షకు సిద్దంకావాలని, గ్రామలలో ఉపాధి పనులు కల్పినలో నిర్లక్షంగా ఉండరాదని, పనులపురోగతి సాధించాలని ఉపాధి సిబ్బందికి ఎంపీడీఓ రాణెమ్మ సూచించారు.

## బర్రెను ఢీకొని బైకు ప్రమాదం..యువకుడికి రక్తగాయాలు



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మదర్ పురం గ్రామం నందు ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద సర్వీస్ రోడ్డులో బర్రె అడ్డు రావడంతో బైకు పై వస్తున్న వ్యక్తి ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకొని యువకుడికి గాయాలైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది.వివరాలు ఇలా ఉన్నాయి.కలుగొట్ల గ్రామానికి చెందిన బాలన్న కుమారుడు మధు అనే వ్యక్తి బింగిదొడ్డి గ్రామానికి చెందిన యువతీతో వివాహం చేసుకున్నాడు. భార్య ఊరు బింగి దొడ్డి కావడంతో బుధవారం కలుగొట్ల గ్రామం నుండి బింగిదొడ్డికి వెళ్తుండగా మండల పరిధిలోని మదర్ పురం గ్రామం నందు ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద సర్వీస్ రోడ్డులో బర్రె అడ్డు రావడంతో బైకు పై వస్తున్న మధు బర్రెను ఢీకొని రక్తగాయాల పాలైయ్యాడు. ఈ ఘటనలో ఇతని ఎడమ కాలు తొడ భాగంలో ఫ్యాక్చర్ అయ్యిందని 108 సిబ్బంది తెలిపారు. మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్సులో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని, ఇతని తలకు హెల్మెట్ ధరించినందువలన ప్రాణాపాయం తప్పిందని పైలట్ ఉస్మాన్ భాష జుమీ. ఖాదర్ బాషా తెలిపారు.

# వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి


మాట్లాడుతున్న జిల్లా అభివృద్ధి అధికారి బాలకృష్ణారెడ్డి

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** వేసవి సమీపిస్తుంది ఇక గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా స్థానిక అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా అభివృద్ధి అధికారి బాలకృష్ణారెడ్డి సూచించారు. ఆయ న బుధవారం గోనెగండ్ల మేజర్ పంచాయతి కార్యాలయం సందర్శించారు. గ్రామంలో ఇంటి, కొళాయి, దుఖానాల పన్నులు ఎలా వసూళ్లు అవుతున్నాయని కార్యదర్శి సతీశున్ అడిగి తెలుసుకున్నారు. ఈ నెల28 లోపు గ్రామాలలో వంద శాతం పన్నులు వసూళు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అరకొరగా మిగిలిన పెండింగ్ పన్నులను మార్చి 15లోపు పెనాల్టీ తో వసూళ్లు చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో స్వయంగా ఆదాయవనరులను పెంచుకొని గ్రామాభివృద్ధికి తోడ్పడేవిధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఇప్పటికే అవగాహన సదస్సులు నిర్వహించి శిక్షణ ఇచ్చామని తెలిపారు. వచ్చేది వేసవి కాలం కావడంతో గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీల పై ఉందన్నారు. మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ హైమావతి, కార్యదర్శి సతీశ్ కుమార్, శానిటరిఇన్స్పెక్టర్ మలాంగ్, సుబాన్, అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# చెలిమె దేవస్థానం నందు హోమం అభిషేక కార్యక్రమాలు

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః** యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయానికి కూతవేటు దూరంలో ఉన్న మారునీళ్ల చెలిమే దేవస్థానం నందు ధ్వజస్థంభ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన సాయినాథ్ వారి ధర్మపత్ని స్వప్న దంపతులచే కిశోర్ ఆధ్వర్యంలో హోమం, అభిషేక పూజలను నిర్వహించడం జరిగింది. హైదరాబాద్‌కు చెందిన సాయినాథ్ స్వప్న దంపతులకు చెలిమే డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఛైర్మెన్ బత్తుల రామ్మోహన్ రెడ్డి, బత్తుల రామకృష్ణా రెడ్డి, బత్తుల రమణా రెడ్డీలు శాల్వ కప్పి సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.


సాయినాథ్ స్వప్న దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

## అంతర్‌రాష్ట్ర స్థాయి పురుషుల కబడ్డీ పోటీలను ప్రారంభించిన టిడిపి మండల కన్వీనర్



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎన్.కొంతలపాడు గ్రామంలో అంబాసహిత యాగంటీశ్వస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అంతర్‌రాష్ట్ర స్థాయి పురుషుల కబడ్డీ పోటీలను టిడిపి మండల కన్వీనర్ దుగ్గపాటి నాగిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గ్రామ పెద్దలు యు.శ్రీనివాసులు మరియు పలువురు ప్రముఖులతో కలిసి కొబ్బరికాయలు కొట్టి పోటీలకు శ్రీకారం చుట్టారు.కబడ్డీ పోటిల్లో పాల్గొనే జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకుని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ నాగిరెడ్డి మాట్లాడుతూ యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు నియమం, క్రమశిక్షణను పెంపొందిస్తాయని అన్నారు. యువతను ప్రోత్సహించేందుకు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు అంతర్‌రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో క్రీడలకు మరింత ప్రాధాన్యం పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. పోటీల్లో విజేతలైన జట్లకు దాతల సహకారంతో బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, గ్రామస్థులు, యువత మరియు నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి పాలనలో జాతీయ రహదారుల అభివృద్ధి


మాట్లాడుతున్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత జాతీయ రహదారుల అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్‌లో మొత్తం 8.360 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉండగా సాంధ్రతలో ప్రతి లక్ష మందికి 17.64కిలో మీటర్లతో దేశంలో తొలిస్థానం లో ప్రతి వెయ్యి చదరపు కిలోమీటర్లకు 53.65 కిలో మీటర్లతో ఏపీ రెండవస్థానంలో ఉందని గర్వంగా చెప్పగలుతున్నామన్నారు. 2024 - 2025 ఆర్థిక సంవత్సరంలో సుమారు 770 కిలోమీటర్ల ఎన్.హెచ్ రహదారులు 11.325 కోట్ల వ్యయంతో నిర్మించబడ్డాయని ప్రస్తుతం మొత్తం ఎన్.హెచ్ రహదారులు 55.506కోట్ల వ్యయంతో 2.487 కిలోమీటర్ల మేర వివిధ దశల్లో పనులు కొనసాగుతున్నాయని 2025–2026 ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా 98.635 కోట్లతో 1902 కిలోమీటర్ల మేర పనులు పూర్తి చేశామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎండిబి రోడ్లను నిర్వీర్యం చేశారని నాడు 30శాతం ముడుపులు చెల్లించి పనులు ప్రారంభించారని కాంట్రాక్టర్లను బెదిరించిన వైసీపీ శ్రేణులు నేడు విమర్శించడం సిగ్గుచేటన్నారు. గత ప్రభుత్వం వల్ల అర్ధాంతరంగా ఆగిపోయిన ఎన్.డి.బి పనులను కాంట్రాక్టర్లతో మాట్లాడి నిధులు విడుదల చేసి పనులను ప్రారంభించామని తెలిపారు.

# మోటారు సైకిళ్ల దొంగ అరెస్టు

**– ఐదు మోటారు సైకిళ్లు స్వాధీనం –**


స్వాధీనం చేసుకున్న బైకులతో సిఐ వేణుగోపాల్,పోలీసు బృందం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాలలో మోటార్ సైకిళ్ల దొంగను అరెస్టు చేసి, అతని వద్ద నుంచి ఐదు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నంద్యాల ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదే శాల మేరకు నంద్యాల ఎఎస్పీ మందా జావళి పర్యవేక్షణలో పోలీసు బృందం భారీ వాహనాల చోరీ ముఠా గుట్టు రట్టు చేసింది. సిఐ వేణుగోపాల్ వెల్లడించిన వివరాలు మేరకు సుమారు రూ.1.80లక్షల విలువైన వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రం ఎస్పీవైరెడ్డి డిగ్రీ కళాశాల సమీపంలో అనుమానస్పందగా తిరుగుతున్న మదార్‌వలి అనే వ్యక్తిని త్రీటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. జల్సాలకు అలవాడు పడి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో బైక్ దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారన్నారు. ఇందుకు సంబంధించి త్రీటౌన్‌లో దొంగలించబడిన 3 బైకులు,తాలుకా పోలీసు స్టేషన్‌పరిధిలో 2 బైకులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

**లేగదూడల పోషణపై రైతులకు**

## అవగాహన అవసరం

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** లేగదూడల పోషణపై రైతులకు అవగాహన ఎంతో అవసరం అని ఆదోని పశుసంవర్ధన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మందన్న అన్నారు. బుధవారం మండల పరిధిలోన వీరంపల్లి గ్రామంలో రాష్ట్రీయ గోకుల్మిషన్ ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. లేగదూడలను పెంచిన రైతులు తమ లేగదూడలతో కార్యక్రమానికి హజరయ్యారు. మంచిగా దూడలపోషణ చేసిన రైతులకు ప్రోత్సాహకంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.దూడలను తీసుకువచ్చిన ప్రతి రైతుకు బహుమతులను అందజేశారు.ఉచితంగా నట్టల నివారణ మందులను టానిక్స్, క్యారియర్స్ అందజేశారు.

# నైపుణ్యాలతోనే ఉద్యోగావకాశాలు



ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్: విద్యార్థులు వివిధ కోర్సుల్లో నైపుణ్యాలు పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, నైపుణ్యాలతోనే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వైపిపిఎం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్య అన్నారు. పట్టణంలోని ఎద్దుల పాపమ్మ ఉన్నత పాఠశాలలో9,10 తరగతులకు సంబంధించి వృత్తి విద్యాకోర్సు అభ్యసిస్తున్న దాదాపు 450 కి పైగా విద్యార్థులు పారిశ్రామిక పర్యటనలో భాగంగా చింతకుంట్ల గ్రామానికి దగ్గరలో ఉన్న వ్యవసాయ పనిముట్ల పరిశ్రమ విఆర్ ఆగ్రో కంపెనీని సందర్శించారు. అందులో వ్యవసాయ పనిముట్లు ఏ విధంగా తయారవుతున్నది వాటిని ఏ విధంగా ఉపయోగిస్తారో వాటి గురించి చక్కగా నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ఉపాధ్యాయులు అశోక్ మరియు అక్బర్, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం


మాట్లాడుతున్న రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ

గోనెగండ్ల,మేజర్ న్యూస్: రాష్ట్రంలో కూటమీ ప్రభుత్వంలోనే గ్రామీణా ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ అన్నారు. బుధవారం గోనెగండ్లలో ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో కూటమీ ప్రభుత్వంలో సీసీరోడ్లు, డ్రైనేజి పనులు జరిగాయని ఏడాదిన్నర కాలంలో దాదాపు రూ. 5కోట్ల తో పనులు జరిగినట్లు ఆయ న తెలిపారు. రైతులందరికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వడం, సమగ్రంగా భూసర్వేలు జరపడం జరిగిందన్నారు. కర్నూలు ఎంపీ బస్తిపాడు నాగరాజు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి సహకారంతో మండలంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈపనులు" చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే పలు సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెలుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బీవీకు కృతజ్ఞతలు తెలిపిన బార్ అసోసియేషన్


బార్ అసోసియేషన్ అధ్యక్షులు రషీదుల్లా

ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ : ఎమ్మిగనూరుకు హైకోర్టు మంజూరు చేసిన సబ్ కోర్టు అదనపు కోర్టులను త్వరితగతిన ఏర్పాటు చేసి నిధులను కేటాయించాలని ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని కోరడం హర్షించ దగ్గ విషయమని ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రషీదుల్లా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోనెగండ్ల కోర్టు పరిధిని పత్తికొండ నుండి ఎమ్మిగనూరు కోర్టు పరిధిలో కలపాలని ప్రభుత్వానికి సిఫారసు చేయడం కూడా హర్షించదగ్గ విషయమని తెలిపారు. దీనిపై స్పందించిన న్యాయశాఖ మంత్రి ఫారుక్ సబ్ కోర్టు, అదనపు కోర్టు ఎస్టాబ్లిష్మెంట్ సంబంధించిన విషయం ప్రభుత్వ పరిధిలో ఉందని అదే విధంగాకోర్టుఎస్టాబ్లిష్మెంట్కోసం2026-2027 బడ్జెట్లోని నిధులను కేటాయిస్తామని హామీ ఇవ్వటం సంతోషకరమన్నారు. ఈ మేరకు ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ తరుపున న్యాయశాఖ మంత్రి ఫారుక్, ఎమ్మెల్యే బీవీలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## కరెంట్ స్తంభాన్ని వెంటనే మార్చండి- కౌన్సిలర్

ఆదోని, మేజర్న్యూస్ : ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ అమరావతి నగర్ కాలనీ అభివృద్ధి పనులలో భాగంగా, ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజీలు కొత్తగా వేయించ దం జరుగుతోందని కౌన్సిలర్ లలితమ్మ వెల్లడించారు. అయితే ప్రధాన డ్రైనేజీలు వేయడానికి అడ్డంకిగా ఉన్న 12 -130కరెంట్ స్తంభం డ్రైనేజీ మధ్యలో ఉండి డ్రైనేజీ వేయడానికి రావడం లేదని, ఈ స్తంభం అడ్డంకిగా ఉన్న కారణంగా దాదాపు నెలరోజుల నుండి డ్రైనేజీ పనులు ఆగిపోయాయని, ఎలెక్ట్రికల్ ఏఈకి ఎన్నిసార్లు కోరినా ఫలితం లేకపోవడంతో ఈరోజు ఆదోని సబ్డివిజనల్ ఎలెక్ట్రికల్ అధికారికి వినతిపత్రం అందజేశామని కౌన్సిలర్ వెల్లాలలలితమ్మ తెలిపారు. డిఈవెంటనే స్పందించినఅధికారులకు స్తంభాన్ని వెంటనే మార్చాలని ఆదేశించారు. వెంటనే స్పందించిన డిఈ కౌన్సిలర్ లలితమ్మకి కృతజ్ఞతలు తెలిపారు.

## జెఎస్పీ కార్యకర్తలకు అండగా ఉంటాం

**- 30 కుటుంబాలు జెఎస్పీలో చేరిక - జనసేన పార్టీలోకి ఆహ్వానించిన ఇంచార్జ్ లక్ష్మన్న**



మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ కార్యకర్తలకు అన్నివిధాలుగా అండగా ఉంటామని జనసేన పార్టీ మంత్రాలయం ఇంచార్జ్ వాల్మీకి లక్ష్మన్న తెలిపారు. బుధవారం కౌతాళం మండలం అగసనూరు గ్రామానికి చెందిన 30 కుటుంబాలు జనసేన పార్టీ ఇంచార్జ్ లక్ష్మన్న ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. వారందరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలు, పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చడంతో పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారు వాల్మీకి లక్ష్మన్నకు శాలువ కప్పి పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు నాగరాజు, మునిస్వామి, దావీదు, పేతురయ్య, తిక్కస్వామి, రామన్న, బుడదొడ్డి రాము, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.27లక్షలతో నిధులు మంజూరు


పనులను ప్రారంభిస్తున్న కె.సి డిస్టిబ్యూటరి కమిటీ ఉపాధ్యక్షులు లింగూట్ల వెంకటనాయుడు

దొర్నిపాడుమేజర్,న్యూస్: మండల పరిధిలోని చాకరాజువేముల గ్రామానికి సీసీ రోడ్ల నిర్మాణ పనులకు రూ. 27లక్షల రూపాయలు నిధులు మంజూరైనట్లు కె.సి డిస్టిబ్యూటరీ ఉపాధ్యక్షులు లింగూట్ల వెంకటనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకరాజువేముల మరియు వెంకటేశ్వర నగర్కు సంబంధించి సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆళ్లగడ్డ భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అందులో భాగంగానే వెంకటేశ్వర నగర్లో రూ. 7లక్షల రూపాయలతో 160 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందని ఆమె తెలిపారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ టీడీపీ సీనియర్ నాయకులు భార్గవ్రామ్ నాయుడు, టీడీపీ యువనాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిల ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎక్కడ చూసినా అభివృద్ధి, సంక్షేమం పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కె.సి డిస్టిబ్యూటరి కమిటీ ఉపాధ్యక్షులు లింగూట్ల వెంకటనాయుడు, కాకర్ల జగదీష్ , గోపినేది వెంకటేష్ , మురళి, వెంకటేశ్వర్లరావు, రామకృష్ణ , తమ్మినేని భాస్కర్, కోనయ్య గారి లక్ష్మి శ్రీనివాసులు, బరిగెల చిన్న పాములేటిలు పాల్గొన్నారు.

# ఆదోనిలో 10వేల సభ్యత్వాలు నమోదు లక్ష్యం

**-జనసేన సభ్యత్వ నమోదు ..**
**- జనసేన ఇంచార్జ్ మల్లప్ప**


మాట్లాడుతున్న జనసేన ఇంచార్జ్ మల్లప్ప

ఆదోని, మేజర్న్యూస్ : జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఈనెల 26నుండి చేపడుతున్నట్లు జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ మల్లప్ప తెలియజేశారు. బుధవారం జనసేన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ 22నెలల పాలనలో పంచాయతీ రాజ్ శాఖపై పనితీరు పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. అభివృద్ధి పట్ల తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. దీంతోపాటు ఎన్డీఏ ప్రభుత్వంలో పొత్తు ధర్మం పాటిస్తుందన్నారు. కార్యకర్తలకు పదవులు హోదాల కన్నా ఎన్డీఏ కూటమి ధర్మమే ముఖ్యమన్నారు. పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజల సంక్షేమం, కార్యకర్తల బాగోగుల కోసం తపిస్తూ, దేశంలోనే గుర్తింపు తెచ్చుకున్న నాయకుడని కొనియాడారు. కేవలం పార్టీ సభ్యత్వం ఇవ్వడమేకాకుండా నమ్ముకున్న కార్యకర్తలకు ప్రమాదం జరిగితే కుటుంబం వీధిపాలు కాకుండా కార్యకర్తకు రూ. 500లు చెల్లిస్తే పార్టీ రూ. 500 చెల్లిస్తూ, ఇన్సూరెన్స్ చేయించి కార్యకర్తల కుటుంబాల్లో వెలుగునింపారన్నారు. ఈ ఏడాది పవన్ కళ్యాణ్ మరో అడుగు ముందుకేస్తూ, పార్టీ సభ్యత్వం కొరకు తన సొంత నిధులు రూ. 2కోట్లు చెల్లించగా, సభ్యత్వం రుసుం రూ. 100 తగ్గించి రూ. 400లకే చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 12లక్షల 50వేల మంది కార్యకర్తలు సభ్యత్వం తీసుకున్నారని, ఈ ఏడాది 30నుండి 50 లక్షల సభ్యత్వం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. సభ్యత్వ నమోదు ప్రారంభం అయినప్పటి నుండి ఆదోనిలో ప్రతి ఏడాది 500నుండి 800పెరుగుతూ, నేటి వరకు 3,300సభ్యత్వాలు ఉన్నాయన్నా రు. గతంలో సభ్యత్వాలు నమోదు చేసే కార్యకర్తలను వాలంటీర్గా పిలవబడేవా రని, ఇకపై వారిని సాదక్ లుగా నామకర ణం చేయడం జరిగిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో 75నుండి 100మంది సాధక్లు ఉంటారని, ఆదోనిలో 88మంది సాదక్లను నియమించామన్నారు. సభ్య త్వం ఆన్లైన్ ద్వారానే జరుగుతుందన్నారు. కర్నూలు పార్లమెంట రీ పరిశీలకుడిగా జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డిను నియమించారని ఆయన నేతృత్వంలో ఈనెల 27వ తేదిన ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాల్లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా కో-ఆర్డినేటర్ సురేష్ సైతం హాజరవుతా రన్నారు. గత ఎన్నికల్లో ప్రజల పక్షాన గళమెత్తిన పార్టీ జనసేన అని ఎక్కడ కూడ అవినీతికి తావు లేకుండా ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా నడుస్తున్న పార్టీ జనసేన, అలాంటి పార్టీలో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు.

# గాదిలింగేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.2కోట్ల 68లక్షలు



హొలహర్వి, మేజర్న్యూస్ : మండల పరిధిలోని గూళ్యం గ్రామంలో శ్రీ గాదిలింగేశ్వరస్వామి జోడు రథోత్సవాల ఉత్సవాల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం హుండీ లెక్కింపులోభాగంగా, స్వామివారి హుండి ఆదాయం రూ. 2కోట్ల 68లక్షలు వచ్చినట్లు ఆలయ కమిటీ ఈఓ రాధాకృష్ణ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అత్యవసరంగా తాత్కాలిక హుండీలను మాత్రమే లెక్కించినట్లు ఆయన తెలిపారు. ఈ హుండీ ఆదాయాన్ని దేవాలయ అభివృద్ధికి ఖర్చు చేస్తామని తెలిపారు. కమీషనర్ అనుమతి తీసుకున్న తరువాత పెద్ద హుండీల లెక్కింపు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రకాష్, పూజారి మల్లన్న, యల్లప్ప, డిపి గాదిలింగప్ప, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ సయ్యద్ హాజరాత్ గోకరామయ్యస్వామి ఊరుసు మహోత్సవం

సి.బెళగల్ మేజర్ న్యూస్ : సి.బెళగల్ మండలం బురాన్ దొడ్డి గ్రామంలో శ్రీగోకరామయ్య స్వామి ఊరుసు మహోత్సవం ఏర్పాటు చేయడమైనదని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సయ్యద్ హాజరత్ శ్రీ గోకరామయ్య స్వామి మహోత్సవం ఈనెల 26,27,28 మూడు రోజులపాటు వైభవంగా ఊరుసు జరుగునని, అందులో 26న గురువారం గంధము,27న శుక్రవారం ఊరుసు,28న జియారత్ జరుగులాగున గ్రామ పెద్దలు ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ఊరుసు మహోత్సవంకు వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించి పాత్రులు కాగలరని సూచించారు.

## సమస్యల సాధనకై మాలలంతా ఐక్యమత్యంగా ఉండాలి

బండిఆత్మకూరు, మేజర్న్యూస్ :ప్రస్తుతం రాష్ట్రంలో అరాచకపాలన సాగుతుందని మాలల సంక్షేమ అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెన్నం సుధాకర్, రాష్ట్ర మహిళ అధికారి పాల సుజాత, రాయలసీమ అధ్యక్షులు మేకల ఏసు తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన బండిఆత్మకూరులో మాలల సంక్షేమ అభివృద్ధి సంఘం జిల్లా కమిటీ అధ్యక్షులుగా మిడుతూరు రాముడు, బండిఆత్మకూరు మండల అధ్యక్షులుగా దాసరి ప్రవీణ్కుమార్, మండల కార్యదర్శిగా సాగర్, రాజును ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీలలో కేవలం మాల, మాదిగ అనే కులాలుగా మాత్రమే ఉండేవని తెలిపారు. అయితే చంద్రబాబు, పవన్కళ్యాణ్ కూటమి ప్రభుత్వం కలసి మాదిగ, మాలలను వే రువేరుగా విభజించి పాలిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చాక ప్రజల సమస్యలను ఏమాత్రం పట్టించుకునేవారు కరువయ్యారని ధ్వజమెత్తారు. పసి పిల్లలపై రాష్ట్రంలో ఏదో ఒక మూలన ఆత్యాచారాలు, అఘాయిత్యాలు జరుగుతున్న పట్టించుకోవడం లేదన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలలో పేదలకు వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వమే ప్రైవేటు హాస్పటల్ను పరోక్షంగా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. అంతే కాక ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రవేటీకరణ కుట్ర జరుగుతుందన్నారు. దీని వల్ల వైద్య కళాశాలలు ప్రైవేటు వ్యక్తుల చేతులలోకి పోయ్యే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో సనతానధర్మం, సమానత్వం కొరవడిందన్నారు. ఎస్సీలపై ఎన్నో చోట్ల దాడులు జరుగుతున్న పట్టించుకోవడం కరువైందన్నారు. వీటిపై పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు.

# పథకాల అమలు వేగవంతం చేయాలి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో అమలులో ఉన్న సౌర విద్యుత్ పథకాల పురోగతిని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఏపీఎస్‌పిడిసిఎల్ పర్యవేక్షక ఇంజనీర్ సుధాకర్, కార్యనిర్వాహక ఇంజనీర్లు, సౌర సంస్థల ప్రతినిధులతో కలిసి వివిధ పథకాల అమలుపై సమీక్షించారు. పిఎం–కుసుమ్–సి పథకం కింద జిల్లాలో చేపట్టిన 9 పనుల్లో 4 పనులకు ఇప్పటికే స్థలాలు ఖరారయ్యాయని మిగిలిన పనులకు భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఖరారైన పనులకు వెంటనే కార్యాచరణ ప్రారంభించాలని ఆదేశించారు. ఈ పథకం ద్వారా రైతులకు పగటి పూట నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించవచ్చని తెలిపారు. జిల్లాలో 117 ఎకరాల్లో 29 మెగా వాట్ల సామర్థ్యంతో సౌర విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు వృద్ధి ఇన్‌ఫ్రాటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లెటర్ ఆఫ్ అవార్డ్ జారీ చేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా 13595 వ్యవసాయ పంప్ సెట్లకు నిరంతరం సౌర విద్యుత్ సరఫరా కల్పిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. పిఎం సూర్య ఘర్ ముక్త్ బిజిలి యోజనా మరియు రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. మూలధనం విధానం కింద ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు కేటాయించిన పైకప్పు సౌర కేంద్రాల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలని సంబంధిత సంస్థలను ఆదేశించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఏపీఎస్‌పిడిసిఎల్ సిబ్బంది, సౌర సంస్థలు కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సూచించారు. పథకాల ప్రయోజనాలు, ప్రభుత్వ రాయితీలు, బ్యాంక్ రుణ సౌకర్యాలపై వినియోగదారులకు స్పష్టంగా తెలియజేసి నమోదు సంఖ్యను పెంచాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు శాశ్వత విద్యుత్ పరిష్కారం దిశగా జిల్లా ముందంజలో నిలవాలని ఆకాంక్షించారు.

# తాత్కాలిక రోడ్డు... తప్పని ఇబ్బందులు !

**వాహనచోదకులు, కాలినడక ప్రయాణికులను కమ్మేస్తున్న దుమ్ము**
**పట్టించుకోని అధికారులు**

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** మండలంలో పెద్దపాడు నుంచి లక్ష్మీపురంకు వెళ్లే రహదారిని అధికారులు తాత్కాలికంగా వేయడంతో ప్రయాణికులు, వాహనదారులు, విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్డుపై వాహనాలు వెళ్తున్నప్పుడు ముందు వెళ్తున్న వాహనం నుండి వచ్చే దుమ్ము, ధూళితో వెనుక వచ్చే వాహనదారులుకు దారి కనబడక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి రోడ్డుపై ప్రయాణం నరక ప్రయాణంగా మారిందని వాహనదారులు వాపోతున్నారు. ప్రమాదాలు కూడా జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి అధికారులకు కనబడదా..?అని ప్రయాణికులు, వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డు వేయాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుకుంటున్నారు. ఇదే రోడ్డు మార్గంలో జడ్‌పి హైస్కూల్ ఉండడంతో విద్యార్థులు కుడా ఈ రోడ్డు మార్గాన ప్రయాణించాల్సి ఉంది. పాఠశాలకు వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరిగి ఆటోలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొందని, తక్షణమే రహదారి వేయాలని వాహనదారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు కోరుతున్నారు.



ఇక్కట్లు పడుతున్న వాహనదారులు



రోడ్డుపై నడిచి వెళ్తున్న విద్యార్థులు

# ముస్తాబైన దస్తగిరి స్వామి దర్గా

**2వ తేదీన ఉరుసు**

**చాగలమర్రి,మేజర్‌న్యూస్:** చాగలమర్రి మండల పరిధిలోని పెద్దవంగలి గ్రామంలో వెలిసిన ప్రసిద్ధి గాంచిన శ్రీ దస్తగిరిస్వామి దర్గా ఉరుసుకు ముస్తాబు చేయడం జరిగింది. ఈ నెల 1వ తేదీన గంధం, 2న సోమవారం ఉరుసు నిర్వహించబడునట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి ఏడాది రెండు రోజులపాటు నిర్వహించే గంధము, ఉరుసు వేడుకలకు సుదూర ప్రాంతాల నుండి భక్తులు పెద్దవంగలి గ్రామానికి తరలి వస్తారు దస్తగిరి స్వామిని కొలిచే వారికి కొంగు బంగారం అవుతుందని భక్తుల విశ్వాసం ఉరుసు వేడుకలను కడప, కర్నూలు జిల్లాలతోపాటు ఇతర రాష్ట్రాల నుండి భక్తులు తరలి రావడం విశేషం ఈ పండుగను గ్రామంలో గ్రామోత్సవాన్ని ప్రధాన వీధుల గుండా ఘనంగా నిర్వహిస్తారు. గ్రామంలో ప్రతి ఇంటికి బంధువులు, స్నేహితులు సన్నిహితులతో కిటకిటలాడుతూ సోభయమానంగా దస్తగిరిస్వామిని దర్శించుకొని తమ మొక్కులు చెల్లిస్తారు. ఉరుసు రోజున దస్తగిరి స్వామిని దర్శించి వేడుకుంటే తమ కోరికను నెరవేరుస్తాడని భక్తుల



యొక్క నమ్మకం. నూతన దంపతులు స్వామి వద్ద వేడుకొని ప్రత్యేక ఫాతేహాలు సమర్పిస్తారు.సంతానం సాఫల్యం కూడా కలుతుందని వారి నమ్మకం ఈ ఉరుసు సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని గ్రామానికి చెందిన బియ్యం వ్యాపారి షబ్బీర్ ఆధ్వర్యంలో నిత్యం అన్న దాన కార్యక్రమాన్ని ఉచితంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. మండలంలో కూడా ఈ పండుగను ప్రధానంగా ఆచరించడం జరుగు తుంది.

# ఘనంగా బసాపురంలో దేవర మహోత్సవం



కుంభాలతో మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండలంలోని 52 బసాపురంలో మారెమ్మ దేవమ్మ దేవతల దేవర ఉత్సమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వస్త్రాలు, ఆభరణాలు పూలతో అలంకరించి, మహామంగళహారతి వంటి పూజలు చేశారు. మేళతాళాలు మంగళ వాయిద్యాలు, డప్ వాయిద్యాలతో భక్తులు నైవేద్యాలు సమర్పించి కుంభాలతో మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారిని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రదీప్‌రెడ్డి, మండల కన్వీనర్ భీమ్‌రెడ్డి, సర్పంచ్ రాఘవరెడ్డిలు దర్శించుకున్నారు. అనంతరం వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులుకు గ్రామస్థులు వైసీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. దేవర సందర్భంగా అన్ని సదుపాయాలు ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు ఏర్పాట్లు చేశారు.



దేవర ఉత్సవంలో పాల్గొన్న వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు

## మ్యుటేషన్‌లు గడువులోగా
# పూర్తి చేయాలి

**– ప్రజా సేవలో 80 శాతం సానుకూలత లక్ష్యం**
**– జిల్లా కలెక్టర్ రాజకుమారి**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** భూ సంబంధిత సమస్యలకు సంబంధించిన పెండింగ్ మ్యుటేషన్‌లను గడువులోగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం రాత్రి కలెక్టరేట్‌లో మండల తహశీల్దార్‌లతో వీడియో సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్‌లను తక్షణమే పూర్తి చేయాలని తెలిపారు. రీసర్వే పూర్తి అయిన గ్రామాల్లో భూ రికార్డుల నమోదు ప్రక్రియను గడువులోగా ముగించాలని తెలిపారు. ప్రతి ధరఖాస్తును నిర్ధిష్ట గడువులోపు పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. కోటపాడు వంటి గ్రామాల్లో నమోదైన పొరపాట్లను సరిదిద్దుతూ బాధితులకు న్యాయం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో ఉన్న పెండింగ్‌ను పూర్తిగా తొలగించాలని తెలిపారు. ప్రభుత్వ సేవలపై ప్రజల సానుకూల భావనను 80 శాతం పైగా పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హౌసింగ్ ఫర్ ఆల్ పథకం కింద పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల చొప్పున సర్దుబాటు, కొత్త ఇంటి స్థలాల సేకరణపై నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సేవలో పారదర్శకత, వేగం, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, విఆర్‌ఓ రాము నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మూలసాగరం నుంచి
# హోళం బండి



అహోబిళంకు బయలుదేరిన హోళం బండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** ఆళ్లగడ్డ అహోబిళం లక్ష్మీ నరసింహ స్వామి బ్రహోత్సవాల్లో భాగంగా నంద్యాల పట్టణంలోని మూలసాగరం నుంచి హోళం బండి బయలుదేరింది. గత కొన్ని సంవత్సరాలుగా సాంప్రదాయంగా మూల సాగరం నుంచి అహోబిళం బ్రహోత్సవాలను పురస్కరించుకొని హోళం బండి తో అహోబిలంకు పాదయాత్రగా వెళ్తారు. ఈ సందర్భంగా స్వామి వారి హోళం బండికి ప్రత్యేక పూజల అన ంతరం పెద్ద సంఖ్యలో భక్తులు బయలుదేరి వెళ్లారు.

# పాత్రికేయులకు అక్రిడేషన్ కార్డులు పంపిణీ

నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ : 2026–27 సంవత్సరానికి జిల్లాలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అక్రిడేషన్ కార్డులను జిల్లా కలెక్టర్, జిల్లా అక్రిడేషన్ కమిటి చైర్మెన్ రాజకుమారి బుధవారం కలెక్టర్ చాంబర్‌లో అందజేశారు. జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటి మొదటి సమావేశంలో ఆమోదం పొందిన 508 మంది పాత్రికేయులకు అక్రిడేషన్లు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అక్రిడేషన్ కోసం ధరఖాస్తు చేసుకున్న అర్హతను పరిశీలించి తదుపరి కమిటి సమావేశంలో వారికి మంజూరు చేయనున్నట్లు తెలిపారు. మొదటి జాబితాలో ఆమోదం పొందిన పాత్రికేయులు డిఐపిఆర్ఓ కార్యాలయం నుంచి అక్రిడేషన్ కార్డులు స్వీకరించి ప్రభుత్వం కల్పించిన ఆర్టీసీ బస్సు ప్రయాణం సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐపిఆర్ఓ, ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బంకులను తొలగించండి

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** స్థానిక ము స్లీం మైనార్టీల స్మశాన వాటికకు ఉత్తర దిక్కులో ఉన్న వంకపై కొందరు ఆక్రమం గా ఏర్పాటు చేసుకున్న బంకులను వెంటనే తొలగించాలని బుధవారం ముస్లీం మైనార్టీల కులస్థులు గ్రామ పంచాయతీ అభివృద్ధి ఆధికారి రాజశేఖర్‌గౌడకు వినతిపత్రం ఇచ్చారు. బస్టాండ్‌ వద్ద ఉన్న మసీదు భాగంలో ఉన్న వంకపై పంచాయతీ చెందిన బంకులు, ప్రవేట్‌ బంకుల వ్యక్తులు వారి హద్దులను దాటి వంకపై పూర్తీ కబ్జా చేశారని వారు చెప్పారు. కార్యక్రమంలో జామీయతే అహలే అధ్యక్షుడు సాదిక్‌,ఉపాధ్యక్షుడు వలి,అబ్దుల్‌ సుభాన్‌,మసీదు కమిటి సభ్యులు అమీన్‌, మోయిన్‌, మాషా, అల్లా వెల్ఫేర్‌ సోసైటి అధ్యక్షుడు మహబూబ్‌బాషా, తన్వీర్‌, షబ్బీర్‌, జక్రియ, లతీప్‌, వలిబాషా, తాహేర్‌, ముజమ్మిల్‌ పాల్గొన్నారు.



పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్‌గౌడకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

## బసవేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**కోసిగి మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని జంపాపురం గ్రామంలో వెలసిన శ్రీబసవేశ్వరస్వామిని ఎమ్మెల్యే బాలనాగరెడ్డి బుధవారం దర్శించుకోవడం జరిగింది. శ్రీబసవేశ్వరస్వామి రథోత్సవం నిర్వహించ డం జరుగుతుంది. దీనిలో భాగంగా ఎమ్మెల్యే బాలనాగరెడ్డి స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అదే గ్రామంలో యల్లమ్మ వారి పెళ్ళివేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యువనేత దశరథరెడ్డి, కాంట్రాక్టర్‌ బసిరెడ్డి పాల్గొన్నారు.




స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బాలనాగరెడ్డి

## యాగంటీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్‌ :** మండల పరిధిలోని ఎన్‌ కొంతలపాడు గ్రామంలో వెలసిన అంబాస హిత యాగంటీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మో త్సవాల సందర్బంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈఓ చంద్రశేఖర్‌ రెడ్డి ఆద్వర్యంలో ఉత్సవ కమిటీ చైర్మన్‌ శ్రీనివాసులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్ద ల సమక్షంలో స్వామి వారికి పంచామృతాభిషేకం, నిర్వహించిన అనంతరం ధూప, దీప, నైవేద్యాలను శాస్త్రోక్తంగా సమర్పించారు. తహశీల్దార్‌ విద్యాసాగర్‌ ఆలయానికి రావడంతో ఆలయ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి వారి తీర్థప్రసాదాలను అందచేశారు. అనంతరం తహశీల్దార్‌ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో గ్రామ పెద్దలు చంద్రశేఖరప్ప, రామకో టేశ్వర రావు, వెంకటేశ్వర్లుతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



స్వామి వారికి పూజలు నిర్వహిస్తున్న తహశీల్దార్‌, గ్రామస్తులు

## కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు

**కర్నూలు (కేఎంసీ), మేజర్‌న్యూస్‌ :** నగరపాలక సంస్థకు సంబంధించి వివిధ న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు వేగంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ పి విశ్వనాథ్‌ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కోర్టు కేసుల స్థితిగతులపై అన్ని విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా కమీషనర్‌ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, పిటిషన్‌ దారులు న్యాయవాదులతో సమన్వయం చేసుకుని వేగవంతంగా పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. కౌంటర్ల దాఖలు, న్యాయస్థానాల ఆదేశాల అమలు వంటి ప్రక్రియలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఎస్‌ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డా. నాగప్రసాద్‌ బాబు, ఇంచార్జ్‌ సిటీ ప్లానర్‌ ప్రదీప్‌ కుమార్‌, లీగల్‌ అడ్వైజర్‌ కృష్ణమూర్తి, సూపరింటెండెంట్లు సుబ్బన్న, మంజూర్‌ బాష, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న కమిషనర్‌ విశ్వనాథ్‌

## మామిడి తోటలను పరిశీలించిన అధికారులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్‌ :** మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలోని మామిడి తోటలను జిల్లా ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణారెడ్డి, మండల ఉద్యాన అధికారి అనూషలు కలిసి సందర్శించారు. ఈ సందర్బంగా తోటల ప్రస్తుత పరిస్థితిని సమీక్షించి రైతులతో ప్రత్యక్షంగా చర్చించారు. ఈ ఏడాది మామిడి తోటల్లో పూత పూర్తి సమృద్ధిగా వచ్చినప్పటికీ ప్రస్తుత వాతావరణ మార్పుల ప్రభావంతో తేనెమంచు పురుగు, తామర పురుగుల దాడి పెరిగి పూత రాలే పరిస్థితి నెలకొందని అధికారులు వివరించారు. తేనెమంచు పురుగు నివారణకు ఇమిడాక్లోప్రిడ్‌ 0.3మి.లీ లేదా లాంబ్డా సైలోత్రిన్‌ 5ఈసి 1మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఉద్యాన శాఖ ఆద్వర్యంలో మామిడి కవర్లు 50శాతం రాయితీపై అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు అనిత, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.



మామిడి చెట్లను పరిశీలిస్తున్న ఉద్యాన శాఖ అధికారులు

# కోసిగి సీఐకి అరుదైన గౌరవం

- హత్యకేసు చేధనలో ప్రతిభ చూపిన సీఐ – ముద్దాయికి జీవితఖైదు
- ప్రశంసాపత్రాన్ని అందజేసిన ఎస్పీ కర్నూలు జిల్లా విక్రాంత్‌పాటిల్‌

**కోసిగి మేజర్‌ న్యూస్‌:** కోసిగి మండల సిఐగా పనిచేస్తున్న మంజునాథ్‌కు అరుదైన గౌరవం దక్కింది. జిల్లా యస్‌పి విక్రాంత్‌పాటిల్‌ చేతులుమీదుగా సిఐ మంజునాథ్‌ బుధవారం అందుకున్నారు. 2021 సంవత్సరంలో గోనెగండ్ల మండలం అగ్రహారం గ్రామానికి చెందిన హరిజన హంద్రిదేవదాస్‌ అదే మండలంలోని బైలుప్పల గ్రామానికి చెందిన హరిజన లక్ష్మితో వివాహేతర సంబంధం కొనసాగుతూ ఉండేదన్నారు. కొన్నిరోజుల తరువాత లక్ష్మిపై అనుమానంతో దేవదాసు గొడవపడుతూ ఉండేవడన్నారు. 6-6-2021తేదీలో బంధువుల పెళ్ళికని వెళ్ళిన హరిజన లక్ష్మి ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లి క్రిష్ణమ్మ కూతురు లక్ష్మి కనిపించడంలేదంటూ గోనెగండ్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసి ఉన్నారు. అప్పట్లో ఎమ్మిగనూరు రూరల్‌ సిఐగా మంజునాథ్‌ విధులు చేపడుతున్న సమయంలో ఈ కేసుపై ధర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తులో చాకచక్యంగా కేసును చేధించకుంటూ ముద్దాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చారన్నారు. హంద్రిదేవదాస్‌ హరిజన లక్ష్మిని గుంతకల్‌ చర్చికి వెళదామని మోటర్‌సైకిల్‌పై తీసుకెళ్ళి సమీప పొలాల్లో గొంతునులిమి హత్య చేశారన్నారు. హత్యచేసి ఆమె వంటిపై పెట్రోల్‌తో దహనంచేసినట్లు సిఐ మంజునాథ్‌ గుర్తించడం జరిగింది. దీనితో ముద్దాయి హంద్రిదేవదాసును అదుపులోకి తీసుకొని విచారించగా హత్య అతనే చేసినట్లు ఒప్పుకోవడంతో రిమాండ్‌కు తరలించడం జరిగింది. ఈ సంవత్సరం కేసు కోర్టులో విచారణలో నిజానిజాలతో ముద్దాయికి హంద్రిదేవదాసుకు జీవితఖైదు శిక్షను ఖరారుచేయడం జరిగింది. ఈ కేసులో ప్రతిభ కనబర్చిన సిఐ మంజునాథ్‌కు యస్‌పి వికాంత్రపాటిల్‌ ప్రశంసాపత్రాన్ని అందజేశారు.



ఎస్పీ చేతులు మీదుగా ప్రశంసా ప్రతాన్ని అందుకుంటున్న సీఐ

## మార్చి 7న జిల్లా యోగా పోటీలు

**కర్నూలు స్పోర్ట్స్‌, మేజర్‌న్యూస్‌ :** ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మార్చి 7న నగరంలోని ఔట్‌డోర్‌ స్టేడియంలో ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి బాలికల యోగా పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా యోగా సంఘం వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ డా.ఎస్‌ ముంతాజ్‌ బేగం తెలిపారు. 7సం॥ల నుంచి 9సం॥ల వరకు ఒక విభాగంగా, పదేళ్ల నుంచి 13సం॥ల వరకు మరో విభాగంగా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు కార్యదర్శి మునిస్వామి 79815 15467ను సంప్రదించాలని కోరారు.

## లక్ష్యాలను పూర్తి చేయాలి

**దొర్నిపాడు, మేజర్‌న్యూస్‌:** దొర్నిపాడు ఎస్‌.ఒ పరిధిలోని అన్ని బ్రాంచ్‌ పోస్టాఫీసులు నిర్దేశించిన లక్ష్యాలను మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలని నంద్యాల పోస్టల్‌ సూపరింటెండ్‌ అప్పలస్వామి సిబ్బందికి సూచించారు. బుధవారం మండల కేంద్రమైన దొర్నిపాడు సబ్‌ పోస్టాఫీసును అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజువారి వ్యవహారాలకు సంబంధించిన ఫైళ్లను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆళ్లగడ్డ పోస్టల్‌ ఇన్స్‌పెక్టర్‌ రామసాద్‌ మాట్లాడుతూ తపాల జీవిత భీమా 90 శాతం పైగా పూర్తి అయ్యిందని ఇంకా కొత్త అకౌంట్ల సేకరణ జరుగుతుందని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నంద్యాల పోస్టల్‌ సూపరిన్‌డెంట్‌ అప్పలస్వామి, ఆళ్లగడ్డ పోస్టల్‌ ఇన్స్‌పెక్టర్‌ రామసాద్‌, దొర్నిపాడు పోస్టుమాస్టర్‌ గణేష్‌ , భాస్కర్‌రావు, మహేంద్ర మరియు షఫి పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభ

**కర్నూలు జడ్పీ, మేజర్‌న్యూస్‌ :** కెవిఆర్‌ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగిన రామాయణం మహా కావ్యం పోటీలలో బి కౌశిక్‌ 7వ తరగతి ప్రథమ స్థానం, యస్‌ విష్ణు ప్రియ ద్వితీయ స్థానం, సి మధు 6వ తరగతి తృతీయ స్థానంలో విజేతలుగా నిలిచారు. వీరికి కర్నూ లు విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు గోవింద రాజులు, జిల్లా సహకార్యదర్శి గూడూరు గిరిబాబు, ప్రిన్సిపల్‌ సాధు శ్రీనివాసరెడ్డి బహుమతులను విజేతలకు అందచేసి అభినందనలు తెలిపారు. విద్యార్థులకు కఠోర దీక్షతో రామాయణం మహాకావ్యం నేర్పించిన ఉపాధ్యాయులు విజయ, జయ, వైస్‌ ప్రిన్సిపల్‌ రవి, కుమారిలకు జ్ఞాపికలను అందచేసి అభినందనలు తెలిపారు.

## ట్రాఫిక్‌ నిబంధనలపై అవగాహన

**నంద్యాల అర్బన్‌, మేజర్‌న్యూస్‌ :** రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ట్రాఫిక్‌ నిబంధనలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నంద్యాల పట్టణంలోని పలు ప్రాంతాలలో ట్రాఫిక్‌ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ సునీల్‌ షెరాన్‌ ఆదేశాల మేరకు ట్రాఫిక్‌ ఇన్‌స్పెక్టర్‌ చాంద్‌బాషా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. నూనెపల్లి, బొమ్మలసత్రం, జాతీయ రహదారులపై హెల్మెట్‌ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు. హెల్మెట్‌ ధరించడం ప్రాణరక్షణకు అవసరమని అన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మానవ తప్పిదాల వల్ల జరుగుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్‌ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని కోరారు. మోటర్‌ సైకిల్‌పై ప్రయాణించే వారు హెల్మెట్‌ ధరించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపరాదని అతివేగం ప్రమాదకరమని అన్నారు. అలాగే మైనర్లు వాహనాలు నడుపరాదని తెలిపారు. మోటర్‌ సైకిల్‌పై ఇద్దరికి మించి ప్రయాణించరాదని తెలిపారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్‌ పోలీసులు పాల్గొన్నారు.

## వేతనాలు పెంచకపోతే మరో ఉద్యమానికి సిద్ధం

**డోన్‌రూరల్‌, మేజర్‌న్యూస్‌:** రాష్ట్రంలోని అంగన్‌వాడి వర్కర్లకు, హెల్పర్లకు వేతనాలు పెంచకపోతే మరో ఉద్యమానికి సిద్దంగా ఉన్నాయని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పి.సుంకయ్య, ఏఐటియుసి మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్వర్‌భాషా, జి.అబ్బాస్‌, అంగన్‌వాడి జిల్లా కార్యదర్శి జులేఖ, అంగన్‌వాడి మండల అధ్యక్ష్య, కార్యదర్శులు స్వర్ణలత, మల్లికలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న అంగన్‌వాడి వర్కర్లు, హెల్పర్లు నిరసన దీక్షలు బుధవారం నాటికి మూడవ రోజుకు చేరుకున్నాయి. అనంతరం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అంగన్‌వాడి వర్కర్లకు, హెల్పర్లకు పనిభారం పెంచి, వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని, గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు ఆహారం అందించడంలో ఐసిడిఎస్‌ అక్ష్యాలను ముందుకు తీసుకుపోతున్నది అంగన్‌వాడీలనే, అలాంటి వారికి పనిభారం తగ్గించి, న్యాయస్థానాల తీర్పు ప్రకారం అమలు చేయాలని వారు డిమాండ్‌ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి వర్కర్లు శ్రీదేవి, లత, జయలక్ష్మి, వసంతలు పాల్గొన్నారు.




మూడవ రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న అంగన్‌వాడీ వర్కర్లు

## చనుగొండ్ల దేవరకు హాజరైన ధర్మవరం మన్నె గౌతమ్‌కుమార్‌రెడ్డి

డోన్‌రూరల్‌, మేజర్‌న్యూస్‌: మండల పరిధిలోని చనుగొండ్ల గ్రామంలో బుధవారం జరిగిన ఎల్లమ్మ తల్లి గ్రామ దేవర మహోత్సవంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం యువనేత ధర్మవరం మన్నె గౌతమ్‌కుమార్‌రెడ్డి హజరైయ్యారు. ఈ సందర్భంగా గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కోనేటి కాశీ విశ్వనాథ్‌, శేఖరయ్య, బ్రహ్మయ్య, భీమా, శీలప్పల ఆహ్వానం మేరకు దేవర మహోత్సవానికి ధర్మవరం మన్నె గౌతమ్‌కుమార్‌రెడ్డి హజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట ఎంఎస్‌ఆర్‌ యూత్‌ నాయకులు సీసంగుంతల బబ్యాయాదవ్‌, బిఎడ్‌.భాషా, గుండాల జగన్‌, మురళీ, తిమ్మాపురం సుధాకర్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారికి పూజలు చేస్తున్న ధర్మవరం మన్నె గౌతమ్‌కుమార్‌రెడ్డి, గ్రామ టిడిపి నాయకులు

# ఫర్టిలైజర్ షాపుల తనిఖీ

**అవుకు, మేజర్‌న్యూస్‌:** మండల కేంద్రం అవుకులోని శ్రీనివాస ఏజెన్సీస్, కిరణ్ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్ షాపులను బుధవారం వ్యవసాయ అధికారి కలిమున్నిసా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించిన ఆయన సక్రమంగా ఉండాలని తెలిపారు. రికార్డులు సక్రమంగా లేకుంటే సంబంధిత ఎరువులు, పురుగు మందుల క్రయ విక్రయాలు నిలుపుదల చేస్తామని హెచ్చరించారు. అలాగే యూరియాను అధిక ధరకు అమ్మితే 6 ఎ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.



రికార్డులను పరిశీలిస్తున్న కలిమున్నిసా

# బాబా ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** నంద్యాల పట్టణంలోని విశ్వనగర్ షిర్డీ సాయిబాబా ఆలయంలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ నిర్వాహకులు పిలుపు మేరకు 14 వార్షికోత్సవంలో భాగంగా ఆలయానికి వెళ్లిన ఆయన అన్నదానాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని దేవుడిని ప్రార్ధించానన్నారు.



పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి

# రాజమండ్రిలో చిన్నారుల మృతిపై దిగ్భ్రాంతి

**కర్నూలు జడ్పీ, మేజర్‌న్యూస్ :** రాజమండ్రిలో కల్తీపాలతో పలువురు చిన్నారులు మృతిచెందడంతో పాటు అనేక మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ సంఘటనపై వైసిపి నగర అధ్యక్షుడు అహ్మద్ అలీఖాన్ బుధవారం స్పందించారు. ఆయన చిన్నారుల మరణం పట్ల తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్రంలోని అన్ని పాల కేంద్రాల మీద మెరుపు దాడులు నిర్వహించాలని, అలాగే ఫుడ్ సేఫ్టీ అధికారులు అనేకచోట్ల విస్తృత తనిఖీలు నిర్వహించి ఇటువంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆసరగా నిలవాలని కోరారు.



అహ్మద్ అలీఖాన్

# ఆపదలు ఒకరోజు ముందు చెప్పి రావు కదా..!

- **అవసరానికి డబ్బు కోసం బ్యాంకుకు వెళితే..!**
- **ఖాతాదారులకు ఎదురౌతున్న ఒకరోజు ముందు ప్రశ్న..**
- **రేపురా...ఎల్లుండిరా... అంటూ ఖాతాదారులు బ్యాంక్ చుట్టూ ప్రదక్షిణలు**
- **అధ్వానంగా మారిన ప్యాపిలి స్టేట్ బ్యాంక్ సేవలు**
- **నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్న బ్యాంక్ మేనేజర్, సిబ్బంది**
- **ఐదురోజులుగా పనిచేయని నగదు డిపాజిట్ యంత్రం**
- **స్టేట్ బ్యాంక్ బాటలో యూనియన్ బ్యాంక్**

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** అత్యవసరంగా మా ఖాతాలో నిల్వ ఉన్న డబ్బులు కావాలి సార్ అంటూ పొరపాటున ఆపద సమయంలో ఖాతాదారులు ప్యాపిలి స్టేట్‌బ్యాంక్ మెట్టు ఎక్కితే వారికి బ్యాంక్ మేనేజర్ నుండి బ్యాంక్ సిబ్బంది వరకు ఖాతాదారులకు ఎదురౌతున్న ఒకేఒక సమాధానం ఒకరోజు ముందు చెప్పాలి అని. బ్యాంక్ మేనేజరుకు, బ్యాంక్‌లో విధులు నిర్వహించే సిబ్బందికి వారి ఎదురయ్యే సమస్యలు, ఆపదలు ముందే చెప్పివస్తాయో ఏమో మరి, ఖాతాదారులు వారి ఖాతాలోని డబ్బులను తీసుకోవడానికి మాత్రం ఒకరోజు ముందు చెప్పి తీరాల్సిందే అంటూ ఖాతాదారులకు బ్యాంక్ సిబ్బంది హుకుం జారీ చేస్తున్నారు.

మీకు ఎన్ని కష్టాలు వచ్చినా, ఏ ఆపద వచ్చినా సరే ఒకరోజు ముందు చెబితేనే మీ ఖాతానుండి డబ్బులను డ్రా చేసి ఇవ్వగలం అంటూ పొంతన లేని సమాధానం రావడంతో ఖాతాదారులు అవాక్కౌతున్నారు. మరికొంతమంది ప్యాపిలి స్టేట్‌బ్యాంక్ ఖాతాదారులు బ్యాంక్ సిబ్బంది తీరుపై మండిపడుతున్నారు.

ఏ సేవలు కావాలన్నా ఎస్‌బిఐ లైఫ్ ఇన్సురెన్స్ చేసుకోవాల్సిందే..! ప్యాపిలి స్టేట్ బ్యాంక్ నందు ఖాతాదారులకు ఏవైనా సేవలు కావాలన్నా, కొత్తగా ఖాతా నమోదు చేసుకోవాలన్నా, బంగారు రుణాలు తీసుకోవాలన్నా, తదితర సేవలను వినియోగించుకోవాలన్నా ముందుగా ఎస్‌బిఐ లైఫ్ ఇన్సురెన్స్ చేయించుకుంటేనే బ్యాంక్ సేవలు ఖాతాదారులకు అందిస్తామనే ధోరణితో బ్యాంక్ మేనేజర్, సిబ్బంది సైతం విధులు నిర్వహిస్తున్నారంటూ ఖాతాదారులు, వినియోగదారులు మండిపడుతున్నారు. ఎస్‌బిఐ లైఫ్ ఇన్సురెన్స్ చేయించుకోకపోతే ఇక మీ బ్యాంక్ నుండి ఏ సేవలు అందవనే రీతిలో బ్యాంక్‌లో పనులు జరుగుతున్నాయంటూ ఆరోపిస్తున్నారు. అవసరం ఉన్నా, లేకున్నా ఎస్‌బిఐ లైఫ్ ఇన్సురెన్స్‌ను బలవంతంగా బ్యాంక్ అధికారులు ఖాతాదారులకు అంటగడుతున్నారంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. బ్యాంక్ సిబ్బంది మొత్తం కేవలం ఎస్‌బిఐ లైఫ్ ఇన్సురెన్స్‌పై దృష్టి పెట్టారని, మిగిలిన సేవలను నిర్లక్ష్యం చేస్తూ ఖాతాదారులను ముప్పుతిప్పలు పెడుతున్నారని, ప్యాపిలి స్టేట్ బ్యాంక్ సేవలు అధ్వానంగా ఉన్నాయంటూ ప్రజలు, ఖాతాదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఐదు రోజులుగా డిపాజిట్ మిషన్ బంద్.... దాదాపు ఐదు రోజులు కావస్తున్న నగదును డిపాజిట్ చేసే యంత్రం పనిచేయడంలేదు. నగదును మిషన్‌లో డిపాజిట్ చేయడానికి వచ్చిన ఖాతాదారులకు మిషన్ డిస్‌ప్లేకు బ్యాంక్ సిబ్బంది అతికించిన నాట్ వర్కింగ్ అనే బోర్డు కనిపిస్తుంది. ఇంతటి అధ్వానంగా ప్యాపిలి స్టేట్‌బ్యాంక్ సేవలు ఉన్నప్పటికీ సదరు స్టేట్ బ్యాంక్ ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో, స్థానికంగా ప్యాపిలి స్టేట్ బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకునేవారు లేక సిబ్బందికి వారి ఇష్టానుసారం అయిందంటూ ప్రజలు వాపోతున్నారు.

యూనియన్ బ్యాంక్‌లోనూ ఇదే తీరు. అదేవిధంగా ప్యాపిలి పట్టణంలోని యూనియన్ బ్యాంక్ సేవలు కూడా ఏమాత్రం స్టేట్ బ్యాంక్‌కు తీసిపోవడంలేదు. అక్కడ కూడా ఖాతాదారులకు అత్యవసరంగా నగదు కావాలని యూనియన్ బ్యాంక్‌కు ఖాతాదారులు వెళితే ఒకరోజు ముందు చెప్పాల్సిందే అనే సమాధానం యూనియన్ బ్యాంక్ అధికారులకు ఎదురౌతుంది. ఇలాంటి బ్యాంక్ సేవలు మాకొద్దంటూ, స్టేట్‌బ్యాంక్, యూనియన్ బ్యాంక్‌ల సిబ్బంది సైతం ఖాతాదారులకు అవసరానికి డబ్బులు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ వాపోతున్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచండి

**– ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా పని చేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలతో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు అధికారులతో మాట్లాడుతూ పోలీసు స్టేషన్లను ఆశ్రయించే బాధితుల ఫిర్యాదుల సమస్యలపై సత్వరమే స్పందించి న్యాయం చేయాలన్నారు. నేర నివారణే ప్రధమ లక్ష్యంగా పనిచేస్తేనే పోలీసు శాఖకు మంచి పేరు వస్తుందన్నారు. కార్డన్ సెర్చ్‌లు, రాత్రి గస్తీలు, రౌడీషీటర్లకు కౌన్సిలింగ్, పల్లె నిద్ర కార్యక్రమాలు, గ్రామాల సందర్శనలు, ఆకస్మిక తనిఖీలు, పిడి యాక్ట్‌లు నమోదు చేయాలన్నారు. ప్రజా శాంతికి భంగం కలిగించే వారిపై జిల్లా బహిష్కరణలు, పిడియాక్టులు నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దొంగతనాలు, ప్రాపర్టీ కేసులు చేధించి రికవరీలు పెంచాలన్నారు. ఫోక్సో కేసులలో ఖచ్చితంగా నిర్దేశించిన సమయం లోపే చార్జ్ షీట్ వేయాలన్నారు. ప్రత్యేకంగా ప్రతి ఆదివారం సాయంత్రం వాహనాల



నేర సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ విక్రాంత్‌పాటిల్

సిబ్బందికి ఎస్పీ ప్రశంసాపత్రాలు అందచేసి అభినందించారు. ఈ నేర సమీక్షలో అడిషనల్ ఎస్పీలు, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు బాబు ప్రసాద్, వెంకట్రామయ్య, ఉపేంద్ర బాబు, హేమలత, భార్గవి, డిపిఒ ఏఓ విజయలక్ష్మి, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## పన్నుల చెల్లింపునకు
# ప్రత్యేక కౌంటర్

**కర్నూలు (కేఎంసీ), మేజర్‌న్యూస్ :** పన్నుల చెల్లింపులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుని ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు కమీషనర్ విశ్వనాథ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. నగరంలోని దండగేరి, పెద్ద పడఖాన, 20, 21వ సచివాలయాల్లో, కెఎంసి పాత కార్యాలయం, బి క్యాంపు, అరోరా నగర్, 56, 57 సచివాలయాలు, గురు రాఘవేంద్ర నగర్‌లో రాజీవ్ గృహ కల్ప 92, 93వ సచివాలయాలు, కల్లూరు వార్డు కార్యాలయంలో 84, 85వ సచివాలయాలు, లక్ష్మీ నగర్, జెఎన్‌ఆర్ నగర్‌లో 61, 62 సచివాలయాల్లో ప్రతిరోజు ప్రత్యేక కౌంటర్లు పనిచేస్తాయని ఆయన తెలిపారు.

## స్వచ్ఛ నగరానికి ప్రజల
# భాగస్వామ్యం కీలకం

**కర్నూలు (కేఎంసీ), మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ నగర నిర్మాణంలో ప్రతి పౌరుడు కీలకమని నగరపాలక సంస్థ కమీషనర్ విశ్వనాథ్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నగరాన్ని స్వచ్ఛతలో ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో రహదారులు, గార్బేజ్ పాయింట్ల వద్ద పర్యవేక్షణను కట్టుదిట్టం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు బాధ్యతారహితంగా రోడ్లపై చెత్త వేయకుండా ఉండేందుకు నగరంలోని పలు ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచినట్లు తెలిపారు. చెత్త వేస్తున్న దృశ్యాలు కెమెరాలకు చిక్కిన వెంటనే వాటిని సోషల్ మీడియాలో విడుదల చేయడం జరుగుతుందని కమీషన్ తెలిపారు.

# నరసింహ దీక్ష విరమణ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఎగువ అహోబిల క్షేత్రంలో కొలువైన శ్రీ మాలోల నరసింహ స్వామి సన్నిధిలో శ్రీ సుదర్శన హోమం నిర్వహించారు. ఈ హోమంలో నరసింహ స్వామి దీక్ష తీసుకున్న భక్తులు దీక్ష కాలం ముగియగానే శ్రీ మాలోల సన్నిధిలో సుదర్శన హోమం అనంతరం నరసింహ దీక్ష విరమించారు. గోవింద నామ స్మరణలతో మాలోల నరసింహ స్వామి సన్నిధి మారు మోగింది. అహోబిల దేవస్థానం చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి ఎల్ ఎన్ రామానుజన్ ఆధ్వర్యంలో నరసింహ స్వామి మాల దారులకు, భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు.



# మాదిగలకు రక్షణ కల్పించాలి

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** దళిత మాదిగలకు రక్షణ కల్పించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్నారు. బుధవారం నగరంలోని అంబేద్కర్ భవన్‌లో ఎమ్మార్పీస్ సంఘాల ఐక్యత మహాసభ ఏర్పాటు చేశారు. ఈ సభ ముఖ్య ఉద్దేశ్యం ఇటీవల ఎమ్మార్పీస్ వర్కింగ్ ప్రెసిడెంట్ టిఎం రమేష్ మాదిగ హత్యకు గురికావడంతో రమేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మాదిగలపై దాడులు అరికట్టడంలో, మాదిగలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. టిఎం రమేష్ కుటుంబానికి ప్రభుత్వం రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి, 5ఎకరాల భూమి, ఇంటి నిర్మాణం కొరకు ఐదు సెంట్ల భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సోమసుందరం మాదిగ, మహిళా అధ్యక్షురాలు అడ్డాకుల నాగేశ్వరి, నాయకులు అనంతరత్నం మాదిగ తదితరులు పాల్గొన్నారు.



రమేష్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

# ఆళ్లగడ్డలో మూడు రోజుల రిలే నిరాహార దీక్షలు విజయవంతం

**అంగన్వాడీల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఉద్యమం ఆగదు**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం ముగిశాయి. ఆళ్లగడ్డ ప్రాజెక్టు సిడిపిఓ కార్యాలయం ముందు జరిగిన ముగింపు శిబిరానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు యేసు రత్నం, సిఐటియు ఆళ్లగడ్డ ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీనివాసులు, అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి నిర్మల, జిల్లా ప్రధాన అధ్యక్షులు షేబా హాజరయ్యారు. ఆళ్లగడ్డ ప్రాజెక్టు అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా వేతనాలు పెంపుదల చేయాలని పోరాటం చేస్తున్న అంగన్వాడీ కార్మికులకు పాలకులు అన్యాయం చేస్తురన్నారు. అంగన్వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీసం రూ .26,000 వేతనం ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న 1810 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంటర్లుగా మార్చాలని డిమాండ్ చేశారు. గ్రాడ్యుటి అమలకు గైడ్లైన్స్ రూపొందించాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవులు ఇవ్వాలన్నారు. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అర్బన్ రూరల్ తేడా లేకుండా అందరికి అమలు చేయాలని డిమాండ్ చేశారు. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్ లైన్స్ రూపొందించి అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. మే నెల అంతా వేసవి సెలవుల జీఓ విడుదల చేయాలని, లబ్ధిదారులకు బియ్యం, ఆయిల్, కందిపప్పు, క్వాంటిటీ పెంచి మెనూ చార్జీలు పెంచాలని, ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రీ స్కూల్ బలోపేతం చేసి ప్రీస్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని, ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరినీ అంగన్వాడి సెంటర్లో ఉంచే విధంగా జీవో ఇవ్వాలన్నారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువులు ధరలకు అనుగుణంగా ప్రస్తుత ప్రభుత్వం కార్మికుల వేతనాలు పెంపుదలపై దృష్టి కేంద్రీకరించి కనీస వేతనం అమలు చేయాలన్నారు. గత సమ్మెకాలంలో ఎన్ని నిర్బంధాలు పెట్టిన లాఠి చార్జీలు చేసిన,ఎస్మా ప్రయోగించిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసి ముందు నిలిచిన అంగన్వాడీలకు ఈ ప్రభుత్వం మద్దతు ఇచ్చినట్టు ఇచ్చి ఇప్పుడు విస్మరించడం తగదు అన్నారు. ఈనెల 26, 27 తేదీలలో నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు, మార్చి 2న చలో విజయవాడ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం

సూర్య www.suryaa.com



## టిప్పర్ ఢీకొని వ్యక్తి దుర్మరణం

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్ల-బనగానపల్లె మధ్యలో ఉన్న పెట్రోల్ బంకు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు బుధవారం మధ్యాహ్నం బనగానపల్లె నుండి కోవెలకుంట్లకు వస్తుండగా టిప్పర్ పంచర్ కావడంతో రోడ్డు పక్కల నిలిపి వేయడంతో శివప్ప (32) అనే వ్యక్తి టిప్పర్ వెనుక వైపు ఢీకొనడంతో తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడిక్కడే మృతి చెందారు. కోవెలకుంట్ల పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

## కలుగోట్లలో కాపర్ వైర్ చోరీ

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్ల మండలంలోని కలుగోట్ల గ్రామానికి చెందిన ఎత్తిపోతల పథకానికి సంబంధించి ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్ వైరు చోరికి గురైందని, గుర్తు తెలియని దొంగలు ట్రాన్స్‌ఫార్మర్ ఆఫ్ చేసి వాటిని పగలగొట్టి దాదాపు 600 కేజిల కాప్‌ర్‌వైరును దొంగలించినట్లు గ్రామస్తుల ఫిర్యాదు మేరకు రేవనూరు పోలీసులు చోరి సంఘటనపై విచారణ జరిపారు. గుర్తు తెలియని దొంగలు ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

## టీచర్‌పై చీటింగ్ కేసు నమోదు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** గురుకుల పాఠశాలలో ఉద్యోగం ఇప్పిస్తానని ఇందిరాగాంధీ నగర్‌కు చెందిన శ్రీహరి అనే వ్యక్తి వద్ద రూ.6లక్షలు తీసుకుని ఉద్యోగం ఇప్పించకపోవడంతో 4వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో టీచర్ మహేష్‌పై చీటింగ్ కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు డోన్ మండలంలో టీచర్‌గా పనిచేస్తున్న మహేష్ గౌడ్ గత నాలుగేళ్ల క్రితం గురుకుల పాఠశాలలో అటెండర్‌గా ఉద్యోగం ఇప్పిస్తానని రూ.6లక్షలు తీసుకుని ఇంతవరకు ఉద్యోగం ఇప్పించక, డబ్బులు వాపసు ఇవ్వకపోవడంతో మోసపోయానని గమనించిన శ్రీహరి బుధవారం 4వ పట్టణ పోలీసులను ఆశ్రయించారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

### రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌తోనే...

# సీమ సస్యశ్యామలం

- మార్చి 1న కడపలో సీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై వైఎస్సార్‌సీపీ సమావేశం
- నంద్యాల జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, చిత్రంలో మాజీ ఎంపిలు, మాజీ ఎమ్మెల్యేలు

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** రాయలసీమ సస్య శ్యామలంగా మారాలంటే రాయలసీమ లిఫ్ట్ ఎంతో అవసరమని నంద్యాల జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. నంద్యాలలో వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రామిరెడ్డి, గంగుల బ్రిజేంద్రనాథ్‌రెడ్డి, మాజీ ఎంపిలు, పోచాబ్రహ్మనందరెడ్డి, తలారీ రంగయ్య, జెడిపి ఛైర్మెన్ పాపిరెడ్డితో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ సాధనకై వైఎస్సార్‌సీపీ పిలుపు మేరకు మార్చి 1వతేది కడపలో జరిగే సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీఎం చంద్రబా బునాయుడు స్వార్ధ రాజకీయం కోసం సీమ ప్రజలను, రైతులకు తీరని అన్యాయం చేస్తు న్నారని ధ్వజమెత్తారు. ఆనాడు దివంగత నేత డా.వైఎస్సార్ సీమకు ఎంతో మేలు చేస్తే నేడు చంద్రబాబు తీరని అన్యాయం చేయడం బాధకరమన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ సాధకు ప్రతిఒక్కరూ ఉద్యమించాలని ఈ సందర్భంగా కాటసాని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అమీర్ బాష, డా.శశికళారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ

# నగదు రహిత వైద్య సాయం

- జిల్లా కలెక్టర్ రాజకుమారి



నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు తక్షణ, నగదు రహిత వైద్య చికిత్స అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎం రావత్ పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని కలెక్టర్ రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా రవాణా శాఖ అధికారి, మున్సిపల్ కమీషనర్లు, రోడ్లు, భవనాల శాఖ అధికారులు, పోలీసు శాఖ అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రమాదం జరిగిన తొలి 7 రోజుల్లో ఒక్కొక్క బాధితుడికి గరిష్టంగా రూ.1.50 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్స అందించబడుతుందని తెలిపారు. పోలీసుల ధృవీకరణ అనంతరం సాధారణ గాయాల కేసులో 24 గంటలు, తీవ్ర గాయాల కేసులో 48 గంటల పాటు స్థిరీకరణ వైద్య సేవలు అందించబడతాయని తెలిపారు. ఈ పథకం కింద ఆసుపత్రులకు చెల్లింపులు మోటారు వాహన ప్రమాద నిధి ద్వారా చేయబడతాయని తెలిపారు. ప్రమాదానికి కారణమైన వాహనం భీమా చేయబడినట్లు అయితే భీమా సంస్థలు వ్యయాన్ని భరిస్తాయి. భీమా చేయని సందర్భంలో భారత ప్రభుత్వం జిల్లా కలెక్టర్ల ద్వారా ఖర్చులను భరిస్తుందని తెలిపారు. ఈ పథకం ప్రజలకు అత్యంత ప్రయోజనకరమని అన్నారు. రోడ్డు ప్రమాదాల అనంతరం బాధితులకు ఆలస్యం లేకుండా వైద్య సాయం అందించడంలో ఇది కీలకంగా పని చేస్తుందని తెలిపారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి పథకం గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి సూచించారు.

## రైతు ఆగ్రహం..పశుగ్రాసం దగ్ధం



రోడ్డుపై నిలిపివేసిన పశుగ్రాసం ట్రాక్టర్



దగ్ధమవుతున్న పశుగ్రాసం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా సింధుకూరు గ్రామానికి చెందిన వడ్డే వెంకటక్రిష్ణ అనే రైతు సింధుకూరు నుండి కర్నూలుకు పశుగ్రాసం(ఎండు సొప్ప) తీసు కొస్తుండగా కర్నూలు పట్టణ శావారులోని రాయలసీమ యూనివర్సిటీ వద్ద తనిఖీల్లో భాగంగాఅసిస్టెంట్ మోటార్ వె హికల్ ఇన్ స్పెక్టర్ అడ్డుకున్నారు. ట్రాక్టర్‌కు సంబంధించి పెండిటాక్స్, రవాణా టాక్స్‌కు సంబంధించి ఏకంగా రూ.40 వేలు జరిమానా వేశారు. దీంతో ఆగ్రహానికి గురైన రైతు వెంకటక్రిష్ణ పశుగ్రాసాన్ని అక్కడే కింద వదిలేసి వెళ్లిపోయాడు. అయితే రైతు తిరిగి వచ్చే సరి కి పశుగ్రాసం దగ్ధమైంది. వెంటనే స్థానిక పోలీసులు ఫైరింజన్‌ను పిలిపించి మంటలు ఆర్పారు. ఇరు వర్గా లు తాలుక పోలీస్ స్టేష న్‌కు వెళ్లి ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకు న్నారు. అయితే జరిగిన విషయం అనుమా నాస్పదంగా ఉండడంతో తాలుక ఎస్‌ఐ రామాంజనేయులు ఇరువర్గాల వారిని విచారించి కేసు నమోదు చేస్తామని తెలిపారు.

## వసతి గృహాల్లో వజ్ర పహార్‌పై అవగాహన

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** విద్యార్థుల భద్రత, మాదకద్రవ్యాల చెడు ప్రభావాల పై అవగాహన కల్పించేందుకు ఆపరేషన్ వజ్ర పహార్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు 3వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో కార్యక్రమం నిర్వహించారు. బొమ్మలసత్రంలోని బాలుర వసతి గృహాన్ని సిఐ నాగేంద్ర ప్రసాద్ సందర్శించి విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. వసతి గృహ భద్రత అంశాలపై చర్చించి విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే నష్టాలను వివరించి వాటికి సంబంధిత అనుమానస్పద కార్యక్రమాలు గమనిస్తే వెంటనే పోలీసులకు లేదా 1972 టోల్‌ఫ్రీ నెంబరుకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## పాల డైరీలపై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు



తనిఖీ చేస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారి రాజగోపాల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ, ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆదేశాల మేరకు బుధవారం నగరంలోని పలు పాల డైరీలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. నగరంలోని అరోరా నగర్, చెక్ పోస్టు, అమ్మ హాస్పిటల్ ప్రాంతాలలో ఉన్న ఎస్ఎస్ డైరీ, ఆరోగ్య, గాయత్రీ, వల్లభ పాల డైరీలపై ఫుడ్ సేఫ్టీ అధికారి రాజగోపాల్ ఆద్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆదేశాల మేరకు కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పలు పాల డైరీలపై దాడులు నిర్వహిస్తున్నామన్నారు. పలు డైరీల్లో వాటర్ కల్తీనే ఎక్కువగా ఉందని, కెమికల్స్‌కు సంబంధించినవి ఎలాంటివి కనబడలేదని, ప్రతి డైరీలో శాంపుల్స్ సేకరించి టెస్టింగ్‌కు పంపడం జరిగిందన్నారు. దాడులు నిరంతరం కొనసాగుతాయన్నారు.

# కూటమి ప్రభుత్వానిది...కుట్రల పాలన

- మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కూటమి నేతలు అరాచకాలు సృష్టిస్తున్నారు
- సూపర్ సిక్స్ పథకాలు... సూపర్ ఫ్లాప్
- ధ్వజమెత్తిన ఎమ్మెల్యే బుసిన విరుపాక్షి



సమావేశంలో మాట్లాడుతున్న ఆలూరు ఎమ్మెల్యే బుసిన విరుపాక్షి

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వానిది అంతా కుట్రల పాలన అని, మోసపూరిత హామీలతో గద్దెనెక్కి అరచాకాలు సృష్టిస్తున్నారని ఆలూరు వైసీపీ ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. స్థానిక ఫంక్షన్ హాల్ బుధవారం మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కల్లబోల్లి మాటలను చెబుతు ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. సూపర్ సీక్స్ పథకాలు ఒక్కటి కూడా సరిగ్గా అమూలు చేయకపోవడంతో అట్టార్ ఫ్లాఫ్ అయ్యాయని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయామంలో జగన్ మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలలతో సుపరిపాలన అందించాని గుర్తు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,జెడ్పిటిసి సభ్యుల స్థానాల మొత్తం వైసీపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. మండల ప్రజలు నన్ను ఎంతోగాను ఆదరిస్తున్నారని చెప్పారు. ఎందు కంటే 2024 సార్వత్రి ఎన్నికల్లో హొళగుంద మండలం నుండి నాకు మంచి మెజార్టీ వచ్చిందన్నారు. కడప జిల్లాలోని పులివెందుల నియోజికవర్గం వైసీపీకి కంచుకోటా ఎలాగో ఆలూరు నియోజికవర్గం కూడా వైసీపీకి అడ్డా అన్నారు. గతంలో ఆలూరును పరిపాలించిన ఎమ్మెల్యేలు, మంత్రులు ఎలాంటి అభవృద్ధి పనులు చేయలేకపోయారని, అంతా స్వార్ధపరులని విమర్శించారు. 2029లో నేను మళ్లీ ఎమ్మెల్యేను అవుతాను, సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి అవ్వడం ఖాయంమని జోష్యం చెప్పారు. నియోజికవర్గంలో ప్రధానంగా రోడ్లు,తాగునీటి సమస్య ఎక్కువగా ఉన్నాయని, వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరవాత పరిష్కారం అవుతాయన్నారు. పార్టీకి కార్యకర్తలే వెన్నుముకం లాంటివాళ్ళు అని కష్టపడిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని చెప్పారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యేను మండల నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి పూలమాలలు వేసి సత్కరించారు. సమావేంలో కన్వీనర్ సఫివుల్లా, నాయకులు ఈసా, శేషప్ప, జిల్లా ఉపాధ్యక్షుడు గిరి, శ్రీనివాసరెడ్డి, చంద్ర, కొండా అమరేశ్, మౌనేశ్, సిద్దయ్య, కృష్ణయ్య, శేక్షావలి, ఎక్కిరప్ప, నెరణికి రవిస్వామి, సుళవాయి సర్పంచ్ మౌలాలి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.